www.prajavinikidi.com

RNI.No :TELTEL/2023/85745

# ప్రజా వినికిడి

మా అక్షరం-మీ ఆయుధం

తెలుగు దినపత్రిక

సంపుటి - 3 సంచిక -212 మంగళవారం 4 నవంబర్ 2025 ఎడిటర్ : మారేపల్లి అశోక్ పేజీలు -8 వెల - 3/- 01

Published From Hyderabad : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts

విలేకరులు కావలెను

తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న

ప్రజా వినికిడి

తెలుగు దినపత్రిక నందు పనిచేయుటకు

జర్నలిజంపై ఆసక్తి కలిగిన విలేఖరులు కావలెను

ఆసక్తి గలవారు సంప్రదించండి

8978701613,7013016545



## చేవెళ్ల వద్ద ఘోర రోడ్డు ప్రమాదం

పులువురికి తీవ్ర గాయాలు

క్షతగ్రానలు ఆస్పత్రికి తరలింపు

మృతుల సంఖ్య పెరిగే అవకాశం

# దూసుకొచ్చిన మృత్యువు

## 20 మంది మృతి



ఆర్టీసి బస్సును ఢీకొన్న కంకర టిప్పర్





**రంగారెడ్డి,ప్రజావినికిడి:** రంగారెడ్డి జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. తాండూరు డిపోనకు చెందిన ఆర్టీసీ బస్సును కంకర లోడుతో వెళ్తున్న లారీ ఢీకొట్టింది. చేవెళ్ల మండలం మిర్జాగూడ సమీపంలో ఈ ఘటన చోటుచేసుకుంది. ఈ ప్రమాదంలో 20 మంది మృతి చెందగా.. 20 మంది తీవ్రంగా గాయడ్డారు. బస్సుపై కంకర లోడు పడిపోవడంతో పలువురు ప్రయాణికులు దానికింద కూరుకుపోయారు. మృతుల్లో 10 మంది మహిళలు, 8 మంది పురుషులు, ఒక చిన్నారి ఉన్నారు.

మిగతా 3లో.



## ప్రధాని దిగ్భ్రాంతి..

- మృతుల కుటుంబాలకు ఎక్స్‌గ్రేషియో ప్రకటన
- ఘటనపై తీవ్ర విచారం వ్యక్తం చేసిన ప్రధాని మోదీ
- మృతుల కుటుంబాలకు రూ. 2 లక్షల చొప్పున పరిహారం
- గాయపడిన వారికి రూ. 50 వేల ఆర్థిక సాయం
- చేవెళ్ల బస్సు ప్రమాదంపై చంద్రబాబు దిగ్భ్రాంతి
- తనను తీవ్రంగా కలచివేసిందన్న ఏపీ ముఖ్యమంత్రి



3లో.

## రేవంత్ రెడ్డీ, నువ్వెంత..

**మాగంటి సునీతకు మేం అండగా ఉన్నాం: కేటీఆర్**

**బోరబండలో కేటీఆర్ రోడ్డు షో**

**సునీతకు కేసీఆర్, కేటీఆర్, విష్ణు అండగా ఉన్నారని వ్యాఖ్య**


**కాంగ్రెస్ గూండాగిరి చేస్తే అరగంటలో మీ ముందు ఉంటామని హామీ**



బోరబండ **నవంబర్ 3 ప్రజావినికిడి,**

"హిట్లర్ వంటి పెద్ద పెద్దవారే చరిత్రలో కలిసిపోయారు, ఇక నువ్వెంత రేవంత్ రెడ్డి, నీ బ్రతుకెంత!" అంటూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర స్థాయిలో విమర్శించారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో భాగంగా బోరబండలో రోడ్ షో నిర్వహించిన ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. కూకట్‌పల్లి, శేరిలింగంపల్లికి వచ్చిన బుల్డోజర్ రేపు జుబ్లీహిల్స్‌కు రాకుండా ఉండాలంటే మాగంటి సునీతను గెలిపించాలని ఆయన ఓటర్లను అభ్యర్థించారు. మిగతాది 3లో...

# పరిశోధనలే దేశ భవిష్యత్తు



**లక్ష కోట్ల నిధిని ప్రారంభించిన ప్రధాని మోదీ**

- భారత్ మండపంలో ఎస్టిక్ 2025 సదస్సును ప్రారంభించిన ప్రధాని మోదీ
- మహిళల క్రికెట్ జట్టు, ఇస్రో శాస్త్రవేత్తలకు ప్రధాని అభినందనలు
- ప్రైవేటు రంగంలోనూ పరిశోధనలను ప్రోత్సహిస్తామన్న మోదీ
- మూడు రోజుల పాటు కొనసాగనున్న సైన్స్ అండ్ టెక్నాలజీ సదస్సు

**నవంబర్ 3 ప్రజావినికిడి,**

దేశంలో శాస్త్ర, సాంకేతిక రంగాలకు భారీ ప్రోత్సాహం అందిస్తూ ప్రధాని నరేంద్ర మోదీ కీలక ముందడుగు వేశారు. సోమవారం ఢిల్లీలోని భారత్ మండపంలో 'ఎమర్జింగ్ సైన్స్ అండ్ టెక్నాలజీ ఇన్నోవేషన్ కాంక్లేవ్ (ఎస్టిక్) 2025'ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా దేశ శాస్త్ర, సాంకేతిక సామర్థ్యాలను బలోపేతం చేసే లక్ష్యంతో రూ. లక్ష కోట్ల 'పరిశోధన, అభివృద్ధి, ఆవిష్కరణల (%=ఱ×%) పథకం' నిధిని కూడా ఆయన జాతికి అంకితం చేశారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ మాట్లాడుతూ... తొలుత భారత మహిళల క్రికెట్ జట్టు సాధించిన చారిత్రక విజయం గురించి ప్రస్తావించారు. వారి అద్భుత ప్రదర్శనకు దేశం గర్విస్తోందని, యావత్ జట్టుకు తన అభినందనలు తెలియజేస్తున్నానని అన్నారు.

# బాధితులను ఆదుకోవాలి

**ఘోర బస్సు ప్రమాదంపై కేసీఆర్, కేటీఆర్ స్పందన**

**ఆర్టీసీ బస్సు, టిప్పర్ ఢీకొని 19 మంది మృతి**

**మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపిన కేసీఆర్, కేటీఆర్**

**బాధితులను ఆదుకోవాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి**

**గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందించాలని డిమాండ్**



చేవెళ్ల **నవంబర్ 3 ప్రజావినికిడి,**

రంగారెడ్డి జిల్లా చేవెళ్ల సమీపంలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంపై బీఆర్ఎస్ అధినేత కేసీఆర్, పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఆర్టీసీ బస్సును టిప్పర్ ఢీకొన్న దుర్ఘటనలో 19 మంది ప్రయాణికులు మృతి చెందడం పట్ల వారు తీవ్ర విచారం వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. బాధితులను ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ ఘటనపై కేసీఆర్ స్పందిస్తూ... ఇంత పెద్ద సంఖ్యలో ప్రజలు ప్రాణాలు కోల్పోవడం అత్యంత బాధాకరమని అన్నారు. మృతుల కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు మిగతాది 3లో...

## కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్‌ను గెలిపించండి..

మంత్రి పొంగులేటి..

కాళేశ్వరం కమీషన్ సొమ్ముతో బిఆర్ఎస్ కుట్ర..

కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కూలదోయడానికి పన్నాగాలు..

జూబ్లీహిల్స్ ఎన్నికల్లో బిఆర్ఎస్ కాళేశ్వరం అవినీతి సొమ్ము..

500 రోజుల్లో ఎలా కూలుస్తారో చూస్తా: మంత్రి పొంగులేటి..

2లో.



# టిప్పర్ అతి వేగం వల్లే

**: చేవెళ్ల బస్సు దుర్ఘటనపై తెలంగాణ ఆర్టీసీ ప్రకటన**

**రోడ్డు మలుపుగా ఉండటంతో పాటు, టిప్పర్ అతి వేగంతో ఉందని వెల్లడి**

**టిప్పర్ డ్రైవర్ నియంత్రణ కోల్పోయినట్లు ప్రాథమిక దర్యాప్తులో తేలిందని వెల్లడి**

**కంకర ప్రయాణికులపై పడటంతో ఊపిరాడక మృతి చెందారని వెల్లడి**

రంగారెడ్డి జిల్లా చేవెళ్ల బస్సు దుర్ఘటనపై తెలంగాణ ఆర్టీసీ స్పందించింది. టిప్పర్ అతి వేగమే ప్రమాదానికి కారణమని ప్రాథమిక దర్యాప్తులో తేలిందని ఆర్టీసీ తన ప్రకటనలో వెల్లడించింది. ఈ ప్రమాదంలో 19 మంది దుర్మరణం చెందడం పట్ల తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేసింది. రోడ్డు మలుపు వద్ద టిప్పర్ అతి వేగంగా ఉండటం వల్ల డ్రైవర్ నియంత్రణ కోల్పోయాడని తెలిపింది. ఈ ప్రమాదానికి ఆర్టీసీ బస్సు గానీ, బస్సు డ్రైవర్ గానీ కారణం కాదని ఆర్టీసీ స్పష్టం చేసింది. మిగతా3లో...



# కాంగ్రెస్ అభ్యర్ధి నవీన్ యాదవ్‌ను గెలిపించండి..

**మంత్రి పొంగులేటి..**
**కాళేశ్వరం కమీషన్ సొమ్ముతో బిఆర్ఎస్ కుట్ర..**
**కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కూలదోయడానికి పన్నాగాలు..**
**జూబ్లీహిల్స్ ఎన్నికల్లో బిఆర్ఎస్ కాళేశ్వరం అవినీతి సొమ్ము..**
**500 రోజుల్లో ఎలా కూలుస్తారో చూస్తా: మంత్రి పొంగులేటి..**





**ప్రజావినికిడి,(జూబ్లీహిల్స్):**
కాళేశ్వరం ప్రాజెక్ట్‌లో అవినీతి చేసి సంపాదించిన లక్ష కోట్లను బిఆర్ఎస్ పార్టీ ఇప్పుడు రాజకీయాల్లో అడ్డదారిన ఉపయోగిస్తోందని రాష్ట్ర రెవెన్యూ,హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి, రెహమత్ నగర్ డివిజన్ కాంగ్రెస్ ఇన్‌ఛార్జి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆరోపించారు.
సోమవారం నాడు జూబ్లీహిల్స్ నియోజకవర్గం రెహమత్ నగర్ డివిజన్ లో మంత్రి పొంగులేటి పాదయాత్ర నిర్వహించారు. ఎస్. పి. ఆర్. హిల్స్ నుంచి జెండాకట్ట,కార్మికనగర్, వినాయకనగర్ తదితర ప్రాంతాల్లో ఆయన ఇంటింటికి తిరిగి విస్తృతంగా ప్రచారం నిర్వహించి కాంగ్రెస్ అభ్యర్ధి నవీన్ యాదవ్‌ను గెలిపించాలని కోరారు.
ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, కాళేశ్వరం కమిషన్లతో జూబ్లీహిల్స్ ఉప ఎన్నకల్లో కాంగ్రెస్ ను ఓడించాలని బిఆర్ఎస్ ప్రయత్నిస్తోందన్నారు. ఆ అవినీతి సొమ్ముతోనే బిఆర్ఎస్ విచ్చలవిడి ప్రచారం చేస్తోందని ఆరోపించారు. 500 రోజుల్లో ప్రభుత్వాన్ని ఏమైనా జరగొచ్చునంటూ కేటీఆర్ చేసిన ప్రకటనను ప్రస్తావిస్తూ రెండు సంవత్సరాలు పూర్తికాని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కూలదోసి 500 రోజుల్లో ఎలా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తారని ప్రశ్నించారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గం లో బిఆర్ఎస్ అవినీతి సొమ్ము ఏరులై పారుతుందని, ఓడిపోతామని తెలిసి ఆపార్టీ నాయకులు అవాకులు చవాకులు పేలుతున్నారని అన్నారు. విజ్ఞులైన ఈ ప్రాంత ఓటర్లు గత పదేళ్లలో ఆ నాటి ప్రభుత్వం ప్రజలకు , ఈ ప్రాంతానికి ఏమి చేసిందో గమనించి ఉచిత బస్సు మొదలు కొని ఎన్నోసంక్షేమ పథకాలు అమలు చేస్తున్న కాంగ్రెస్ అభ్యర్ధి నవీన్ యాదవ్ ను మంచి మెజార్టీతో గెలిపించాలన్నారు.



పదేళ్లలో చేయని అభివృద్ధి ఇప్పుడు భారాసా వలన ఏమి జరుగుతుందని ప్రశ్నించారు. మీ గల్లీల్లోకి వచ్చే భారాసా నాయకులను ఇంతవరకు ఏం అభివృద్ధి చేశారో చెప్పాలంటూ ప్రశ్నించాలని మంత్రిగారు ప్రజలను కోరారు. ఈ మూడేళ్లే గాక మరో ఐదేళ్ల పాటు కాంగ్రెస్ ప్రభుత్వమే ఉంటుందని, పేదోళ్ల కన్నీరు తుడిచేవరకు కాంగ్రెస్ విశ్రమించదని మంత్రి పొంగులేటి అన్నారు. ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించి తాము ఇంతవరకు గ్రామీణ ప్రజలపై దృష్టి సారించామని ఇకపై పట్టణ పేదలకు ఇండ్లు అందిస్తామని హామీ ఇచ్చారు.

---

# శభాష్ "శంకర్"..!

**తెలంగాణ కాంగ్రెస్ పార్టీ వ్యవహారాల ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్..**
**జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో వీర్లపల్లి శంకర్ వ్యూహంపై ఫిదా..**
**ఎమ్మెల్యే శంకర్ గ్రౌండ్ రిపోర్ట్, వ్యూహ,ప్రతి వ్యూహాలపై టిపిసిసి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ ప్రశంసలు..**





**ప్రజావినికిడి,(షాద్ నగర్):**
తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అందరి కళ్ళు జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలపైనే ఉన్నాయి..అధికార ప్రతిపక్ష విపక్ష పార్టీల మధ్య జరుగుతున్న రసవత్తరమైన ఈ పోరులో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ ఎట్టి పరిస్థితిలోనైనా గెలిపించాలని గట్టిపట్టుదలతో ఉన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నియోజకవర్గంలో మంత్రులకు ఎమ్మెల్యేలకు కీలక నాయకులకు ఇన్చార్జి బాధ్యతలు అప్పజెప్పిన సంగతి విధితమే. అయితే జూబ్లీహిల్స్ నియోజకవర్గం లోని యూసుఫ్ గూడ డివిజన్ లో అత్యంత క్రియాశీలకంగా వందకు పైగా బూతులు ఉన్నాయి. అయితే దాదాపు మెజార్టీ బూతులలో షాద్ నగర్ ఎమ్మెల్యే రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ ఇన్చార్జిగా ఉన్నారు. ఇక్కడ ఉప ఎన్నికల ప్రచార బాధ్యతలు వీర్లపల్లి శంకర్ చేపట్టిన నాటి నుండి ప్రతిరోజు సదర్ ప్రాంతంలో బూతుల వారిగా మద్దతు కూడగట్టడానికి ప్రచారం హెూరాహెూరీగా నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా ఆయన కేటాయించిన ప్రాంతాలలో పూర్తి నెట్వర్క్ తన చేతుల్లోకి తీసుకోవడం, అదేవిధంగా పేపర్ వర్క్ కూడా చాలా పకడ్బందీగా నిర్వహించడం తదితర అంశాలను పిపిసిసి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ ఏర్పాటుచేసిన సమీక్ష సమావేశం సందర్భంగా ప్రత్యేకంగా ప్రస్తావించడం విశేషం. ఈ సమావేశానికి తెలంగాణ రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ ప్రత్యేకంగా హాజరు కావడంతో ఎమ్మెల్యే వీళ్ళపల్లి శంకర్ ఆయన అంచర్ల పనితీరును ఈ సందర్భంగా ప్రస్తావించారు. నియోజకవర్గంలో బాధ్యతలు చేపట్టిన ప్రతి ఒక్కరు ఎమ్మెల్యే వీళ్ళపల్లి శంకర్ చేస్తున్న ఎన్నికల ప్రచార పనులను చూసి మిగతా నేతలు కూడా పకడ్బందీ వ్యూహాలు చేపట్టాలని ఈ సందర్భంగా సమావేశంలో సూచించారు. ముఖ్యంగా టిపిసిసి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ అదేవిధంగా రాష్ట్ర పార్టీ వ్యవహారాల ఇన్చార్జి మీనాక్షి నటరాజన్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ పనితీరును అందరి ముందు ప్రశంసించారు.

---

**సౌదీ అరేబియాలో భారత వైవిధ్య రంగులు మెరిపించిన**

# 'ప్రవాసి పరిచయ్' ఉత్సవం




**ప్రజావినికిడి, (హైదరాబాద్):** భారత రాయబార కార్యాలయం ఆధ్వర్యంలో జరిగిన మూడవ'ప్రవాసి పరిచయ్'సాంస్కృతిక ఉత్సవం నవంబర్ 3న విజయవంతంగా ముగిసింది. అక్టోబర్ 28 నుంచి ప్రారంభమైన ఈ వారాంతపు వేడుక భారత సాంస్కృతిక వైవిధ్యాన్ని అద్భుతంగా ప్రతిబింబించింది. బాలీవుడ్ మ్యూజికల్ నైట్,సూఫీ కవ్వాలి రాత్రులు,రాష్ట్రాల ప్రత్యేక దినాలు ప్రధాన ఆకర్షణలుగా నిలిచాయి. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, తమిళనాడు, మహారాష్ట్ర,గోవా, జమ్మూ,కాశ్మీర్, గుజరాత్,కర్ణాటక, ఒడిశా,పంజాబ్, ఉత్తరాఖండ్ రాష్ట్రాల కళాకారులు తమ సాంస్కృతిక నృత్యాలు,సంగీత ప్రదర్శనలతో ప్రేక్షకులను మంత్ర ముగ్ధులను చేశారు. ఉత్సవం చివరి రోజు కావడంతో గీతా మహోత్సవం'లో మహాభారతం ఆధారంగా రూపొందించిన సంగీత నాటకం విశేష ఆకర్షణగా నిలిచింది. ఈ ఉత్సవం ఉద్దేశ్యం విదేశాలలోని భారతీయులు తమ సంస్కృతి,భాష, సంప్రదాయాలను జరుపుకుంటూ, భారత్%–%సౌదీ మధ్య సాంస్కృతిక బంధాలను బలపరచడమేనని పేర్కొంది.

---

# జూబ్లీహిల్స్ పోరులో నవీన్ యాదవ్ దే గెలుపు..

**కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపుపై ధీమా.. చిన్న శ్రీశైలం యాదవ్,ను మర్యాదపూర్వకంగా కలుసుకున్న నాయకులు..**





**ప్రజావినికిడి,(జూబ్లీహిల్స్):**
జూబ్లీహిల్స్? ఉపఎన్నిక పోరులో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపు ఇక తధ్యమని రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొంకళ్ళ చెన్నయ్య ధీమా వ్యక్తం చేశారు. జూబ్లీహిల్స్ ఉపఎన్నికల బరిలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా స్థానిక యువ నాయకుడు నవీన్ యాదవ్ గెలుపు కోసం సోమవారం నియోజకవర్గంలో షాద్ నగర్ ఎమ్మెల్యే శంకర్ ఇన్చార్జిగా వ్యవహరిస్తున్న యూసుఫ్ గూడా డివిజన్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో స్థానిక కార్యకర్తలతో మతనాలు జరిపారు. ఈ సందర్భంగా చిన్న శ్రీశైలం యాదవ్ అదే విధంగా సినీ నటుడు సుమన్ తదితరులను కలుసుకుని వారితో ఎన్నికల ప్రచార వ్యూహం పై మాట్లాడారు. నియోజకవర్గానికి చెందిన స్థానిక నేతగా, అన్ని వర్గాలకు సుపరిచితుడిగా నవీన్ యాదవ్‌కు మంచి గుర్తింపు ఉందనీ యాదవ సామాజిక వర్గానికి చెందిన నవీన్‌కు బీసీ వర్గాల్లో మంచి పట్టుందనీ నియోజకవర్గంలో మెజారిటీ ఉన్న ముస్లిం మైనారిటీ వర్గాలు కూడా ఆయనను తమవాడిగా భావిస్తుండటం కలిసొచ్చే అంశం అని కాంగ్రెస్ పార్టీ నవీన్ యాదవ్ అభ్యర్థిత్వాన్ని ప్రకటించగానే,వివిధ వర్గాల ప్రజలు ఆయనకు మద్దతు తెలుపుతున్నాయనీ చెన్నయ్య పేర్కొన్నారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గం నుంచి ఆయన కచ్చితంగా విజయం సాధిస్తారని, ఈ ప్రాంత అభివృద్ధికి మరింతగా పాటుపడతారని బస్వం పేర్కొంటున్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిననాటి నుంచి ఇప్పటి వరకు జూబ్లీహిల్స్‌లో తాగునీరు,డ్రైనేజీ వ్యవస్థ,కమ్యూనిటీ హాళ్ల నిర్మాణం, పార్కుల అభివృద్ధి, రహదారుల మెరుగు వంటి మౌలిక సదుపాయాల కల్పనకు రూ.200 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టింది. దీనికి తోడుగా ఇప్పుడు స్థానికంగా ప్రజల సమస్యలు తెలిసిన,ప్రజల మనసెరిగిన నాయకుడిగా నవీన్ యాదవ్ నియోజకవర్గానికి మరింత మేలు చేస్తారని ఇక్కడి ప్రజలు విశ్వసిస్తున్నారు. కాంగ్రెస్ తన అభ్యర్థిగా నవీన్ యాదవ్ పేరును ప్రకటించడంతోనే అధికార పార్టీ గెలుపు ఖరారైందని పేర్కొంటున్నారు. గత పదేళ్లుగా నిర్లక్ష్యానికి గురైన జూబ్లీహిల్స్ నియోజకవర్గాన్ని నవీన్ యాదవ్ అభివృద్ధి పథంలోకి తీసుకొస్తారని చెన్నయ్య ఆశాభావం వ్యక్తం చేశారు. చిన్నయ్య వెంట షాద్ నగర్ కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు షర్ఫుద్దీన్,నీరటి వాసు తదితరులు ఉన్నారు.

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక
మంగళవారం 4 నవంబర్ 2025

# పరిశోధనలే దేశ భవిష్యత్తు..

(మొదటి పేజి తరువాయి)

అలాగే, నిన్న ఇస్రో ప్రయోగించిన జీశాట్-7ఆర్ కమ్యూనికేషన్ ఉపగ్రహం విజయవంతం కావడంపై శాస్త్రవేత్తలను అభినందించారు.దేశంలో పరిశోధన, అభివృద్ధికి కొత్త అవకాశాలు కల్పించేందుకే రూ. లక్ష కోట్ల ఆర్‌డీఐ ఫండ్‌ను ప్రారంభించామని స్పష్టం చేశారు. ప్రభుత్వ సంస్థలతో పాటు ప్రైవేటు రంగంలోనూ ఆవిష్కరణలను ప్రోత్సహించాలన్నదే తమ లక్ష్యమని తెలిపారు. ఆధునిక ఆవిష్కరణల వ్యవస్థను నిర్మించేందుకు 'ఈజ్ ఆఫ్ డూయింగ్ రీసెర్చ్'కు ప్రాధాన్యత ఇస్తున్నట్లు వివరించారు. ఇందుకోసం ఇప్పటికే ఆర్థిక నియమాలు, సేకరణ విధానాల్లో సంస్కరణలు తీసుకొచ్చినట్లు గుర్తుచేశారు.ఈ కార్యక్రమంలో కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్ మాట్లాడుతూ, ప్రధాని మోదీ దార్శనికత వల్లే శాస్త్ర సాంకేతిక రంగాలకు ప్రోత్సాహం లభిస్తోందన్నారు. దశాబ్దాలుగా ప్రతిభ ఉన్నప్పటికీ మన శాస్త్రవేత్తలకు సరైన సౌకర్యాలు లేవని, కానీ మోదీ నాయకత్వంలో ఇప్పుడు వికసిత్ భారత్ దిశగా పయనిస్తున్నామని చెప్పారు. స్టార్టప్‌లు, గగన్‌యాన్, బయోటెక్నాలజీ వంటి రంగాల్లో సాధించిన ప్రగతితో భారత్ ప్రపంచంలోనే నాలుగో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా నిలిచిందని ఆయన పేర్కొన్నారు.నవంబర్ 3 నుంచి 5 వరకు మూడు రోజుల పాటు జరిగే ఈ 'ఎస్టిక్ 2025' సదస్సులో విద్యాసంస్థలు, పరిశోధన కేంద్రాలు, పరిశ్రమలు, ప్రభుత్వ రంగాల నుంచి 3,000 మందికి పైగా ప్రతినిధులు, నోబెల్ గ్రహీతలు, శాస్త్రవేత్తలు పాల్గొంటున్నారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, సెమీకండక్టర్లు, అంతరిక్ష సాంకేతికత సహా 11 కీలక అంశాలపై ఈ సదస్సులో చర్చించనున్నారు. యువ ఆవిష్కర్తలు, స్టార్టప్‌లు, పరిశోధకులను పరిశ్రమలతో అనుసంధానం చేయడానికి, వారి ఆలోచనలకు సరైన వేదికను అందించడమే ఈ సదస్సు ముఖ్య ఉద్దేశమని ప్రధానమంత్రి కార్యాలయం (పీఎంఓ) ఒక ప్రకటనలో పేర్కొంది.

# ఎస్ఎల్‌బీసీ టన్నెల్ విషయంలో రాజకీయం తగదు

- **టన్నెల్ పూర్తి చేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తోందన్న రేవంత్ రెడ్డి**
- **టన్నెల్ బోర్ మిషన్‌తో పనులు పూర్తి చేయడం కష్టంగా మారిందని వ్యాఖ్య**
- **బీఆర్ఎస్ హయాంలో 10 కిలోమీటర్లు కూడా పూర్తి చేయలేకపోయారని విమర్శ**



నాగర్ కర్నూలు**నవంబర్ 3 ప్రజావినికిడి,**

ఎస్ఎల్‌బీసీ టన్నెల్ విషయంలో బీఆర్ఎస్ రాజకీయం చేయడం సరికాదని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. నాగర్ కర్నూలు జిల్లా మన్నెవారిపల్లెలో పర్యటించిన ముఖ్యమంత్రి, హెలీ మాగ్నటిక్ సర్వేకు సిద్ధంగా ఉన్న హెలికాప్టర్, ఆధునాతన పరికరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, ఎస్-ఎల్‌బీసీ టన్నెల్ పూర్తి చేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతో కృషి చేస్తోందని అన్నారు.టన్నెల్ బోర్ మిషన్‌తో పనులు చేయడం కష్టంగా మారిందని అన్నారు. ఈ పనులపై రాజకీయం చేయవద్దని కోరారు. ఎన్ని అవాంతరాలు ఎదురైనా టన్నెల్ పనులు పూర్తి చేసి తీరుతామని అన్నారు. ప్రాజెక్టు మంజూరు చేసినప్పుడు పనుల అంచనా విలువ రూ. 1,986 కోట్లు అని, రెండు దశాబ్దాల్లో ఎన్నో అవాంతరాలు ఎదురయ్యాయని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం ఏర్పడే నాటికి 30 కిలోమీటర్ల టన్నెల్ నిర్మాణం పూర్తయిందని చెప్పారు.

బీఆర్ఎస్ అధికారంలో ఉన్న తొమ్మిదన్నరేళ్లలో 10 కిలోమీటర్ల టన్నెల్ కూడా పూర్తి చేయలేదని విమర్శించారు. పెద్దగా కమీషన్లు రావని ఈ టన్నెల్‌ను పక్కకు పెట్టారని ఆరోపించారు. ఆంధ్రప్రదేశ్‌లో జగన్ ప్రభుత్వం పోతిరెడ్డిపాడును విస్తరిస్తుంటే కేసీఆర్ అప్పుడు చూస్తూ ఊరుకున్నారని ఆరోపించారు. రెండు వేల కోట్ల రూపాయలు ఖర్చు చేసి ఉంటే ఉమ్మడి నల్గొండ జిల్లాకు నీరు అందేదని చెప్పారు. కృష్ణానది మీద చెపట్టిన అన్ని ప్రాజెక్టులను కేసీఆర్ నిర్లక్ష్యం చేశారని మండిపడ్డారు.

బీఆర్ఎస్ హయాంలో సాగునీటి ప్రాజెక్టు కాంట్రాక్టర్లకు రూ. 1.86 లక్షల కోట్లు చెల్లించారని, ఆ మొత్తంలో కాళేశ్వరం ప్రాజెక్టుకే రూ. 1.06 లక్షల కోట్లు చెల్లించారని రేవంత్ రెడ్డి చెప్పారు. రాష్ట్ర విభజన తర్వాత గత పదేళ్లలో ఏపీ ప్రభుత్వం కృష్ణా నదిపై ప్రాజెక్టులు నిర్మిస్తే, కేసీఆర్ మాత్రం ఏమీ నిర్మించలేకపోయారని మండిపడ్డారు.

# దూసుకొచ్చిన మృత్యువు

(మొదటి పేజి తరువాయి)

ప్రమాద సమయంలో ప్రయాణికుల ఆర్తనాదాలతో ఆ ప్రాంతం హృదయ విదారకంగా మారింది. పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని మూడు జేసీబీల సాయంతో సహాయక చర్యలు చేపట్టారు. కంకరలో కూరుకుపోయిన వారిని బయటకు తీసారు. క్షతగాత్రులను చేవెళ్ల ప్రభుత్వాసుపత్రికి తరలించారు. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశముంది. 14 మృతదేహాలకు చేవెళ్ల ప్రభుత్వాసుపత్రిలో పోస్టుమార్టం పూర్తయినట్లు మంత్రి దామోదర రాజనర్సింహ వెల్లడించారు. క్షతగాత్రుల్లో ఐదుగురి పరిస్థితి విషమంగా ఉన్నట్లు చెప్పారు. టీఎస్ 34 టీఏ 6354 నంబరు గల ఆర్టీసీ బస్సు తాండూరు నుంచి హైదరాబాద్ వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగింది. తాండూరులో ఉదయం 4.40 గంటలకు బస్సు బయల్దేరింది. అక్కడ 30 మందికి పైగా ఉద్యోగులు, కళాశాలలకు వెళ్లే ఉద్యోగులు ఎక్కారు. మొత్తంపై బస్సులో సుమారు 72 మంది ప్రయాణికులు ఉన్నారు. విద్యార్థులు హైదరాబాద్‌లోని పలు కళాశాలల్లో చదువుతున్నట్లు సమాచారం. ఆదివారం సెలవు కావడంతో ఇళ్లకు వెళ్లి.. తిరిగి నగరానికి వస్తుండగా ఈ ఘటన జరిగింది. రోడ్డు ప్రమాదంతో హైదరాబాద్-బీజాపూర్ హైవేపై భారీగా ట్రాఫిక్‌జామ్ అయింది. ఈ ఘటనతో చేవెళ్ల-వికారాబాద్ మార్గంలో పెద్ద ఎత్తున వాహనాలు నిలిచిపోయాయి. ఘటనాస్థలంలో సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. ఇప్పటి వరకు 15 మంది ప్రయాణికులతో పాటు బస్సు కండక్టర్ రాధను పోలీసులు రక్షించారు. కండక్టర్‌కు గాయాలు కావడంతో ఆమెను ఆస్పత్రికి తరలించారు. సహాయక చర్యలు జరుగుతున్న సమయంలో చేవెళ్ల సీఐ భూపాల్ శ్రీధర్‌పైకి జేసీబీ ఎక్కడంతో ఆయన ఎడమ కాలికి గాయమైంది. సీఐను చేవెళ్ల ఆస్పత్రికి తరలించి చికిత్స

అందించారు. ఆర్టీసీ బస్సు, టిప్పర్ ఢీ కొనడంతో బస్సులోకి టిప్పర్ దూసుకెళ్ళింది. ఈ ప్రమాదంజరిగినప్పుడు బస్సులో 70 మంది ప్రయాణికులు ఉన్నట్లు సమాచారం. ప్రమాదం జరగటంతో సీట్లలోనే వీరు ఇరుక్కుపోయారు. టిప్పర్‌లోని కంకర బస్సులో పడడంతో ముందు వరుసలో ఉన్న 5 సీట్లు డ్యామేజ్ అయ్యాయి. అయితే ఈ ప్రమాదంలో మృతి చెందిన వారి సంఖ్య పెరిగే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. కాగా ఇప్పటికే ఈ ప్రమాదంలో బస్సులో ఇరుక్కుపోయి.. గాయపడిన 15 మందిని స్థానిక ఆసుపత్రికి తరలించారు. ఇంకా సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. ప్రమాదానికి గురైన బస్సు తాండూరు నుండి హైదరాబాద్ వెళ్తుండగా చేవెళ్ల మండలం మిర్జాగూడ దగ్గర రోడ్డు ప్రమాదం జరిగింది. దీంతో చేవెళ్ల-వికారాబాద్ మార్గంలో ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. ఇటీవల జరిగిన కర్నూల్ బస్సు ప్రమాదంలో 19 మంది సజీవ దహనం




అయిన ఘటన మరువకముందే.. ఈ ఘటన జరగడం రాష్ట్రంలో విషాదాన్ని నింపింది. రంగారెడ్డి జిల్లా చేవెళ్ల మండలం మిర్జాగూడ సమీపంలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాద దృశ్యాలు పలు హృదయాలను కలిచివేస్తున్నాయి. వాహనాలు వేగంగా ఒకదానికొకటి ఢీ కొనడంతో మృతదేహాలు చెల్లాచెదురుగా పడ్డాయి. ఈ ప్రమాదంలో ఇప్పటివరకు 20 మంది మృతి చెందారు. మరికొంత మంది తీవ్రంగా గాయపడ్డారు. మృతుల్లో బస్సు, లారీ డ్రైవర్లు సహా 10 మంది పురుషులు, 9 మంది మహిళలు, ఒక చిన్నారి ఉన్నారు. ఘటన సమయంలో ప్రయాణికుల ఆర్తనాదాలు చేయడం గుండెను పిండేసేవిగా ఉన్నాయి. పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని మూడు జేసీబీల సాయంతో సహాయక చర్యలు చేపట్టారు.

## అతివేగం ప్రమాదాలకు కారణం అవుతోంది

### స్పీడ్ కంట్రోల్ అమలుపై దృష్టి సారించాలి
### అధికారులతో సమీక్షించిన మత్రి పొన్నం

చేవెళ్ల వద్ద జరిగిన బస్సు ప్రమాదంలో రెండు వాహనాలకు ఫిట్‌నెస్ సర్టిఫికెట్ ఉన్నప్పటికీ.. ఇరుకు రోడ్డు, డివైడర్ లేకపోవడం ప్రమాదానికి ఒక కారణంగా తోస్తున్నదని రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ప్రమాద. తీవ్రత కూడా అధికంగా ఉందన్నారు. అలాగే వాహనాల స్పీడ్ లాక్ ఎంతవరకు అమలవుతుందో చూడాలని అధికారులకు సూచించారు. రంగారెడ్డి జిల్లా చేవెళ్లలో బస్సు దుర్ఘటన నేపథ్యంలో తెలంగాణ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఉన్నతస్థాయి సమావేశం నిర్వహించారు. వరుస ప్రమాదాలు, నివారణా చర్యలపై జూమ్ వేదికగా నిర్వహించిన ఈ కీలక భేటీలో స్పెషల్ చీఫ్ సెక్రటరీ వికాస్ రాజ్, రవాణాశాఖ కమిషనర్ ఇలంబర్తి , జేటీసీలు, డీటీసీలు, ఇతర రవాణాశాఖ అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అధికారులకు ఆయన పలు కీలక ఆదేశాలు జారీ చేశారు. వాహనదారులు నిబంధనలు ఉల్లంఘిస్తే ట్రిపుల్ పెనాల్టీ వేయాలి. రవాణాశాఖ అధికారులు ఎన్‌ఫోర్స్‌మెంట్ సీరియస్‌గా, క్రియాశీలంగా ఉండాలి. లారీలు ఇసుక, దస్టును తరలిస్తే.. టార్పాలిన్లు కప్పి ఉంచాలి. రైతులు ధాన్యం తరలింపు వాహనాలపై వేధింపులకు పాల్పడొద్దు. వాణిజ్య, సరుకు రవాణా, ప్రయాణికుల వాహనాలను క్షుణ్నంగా తనిఖీ చేయాలని అధికారులకు సూచించారు. ఘటన జరిగినప్పుడే దాడులు చేయడం కాదు.. నిరంతరం కార్యాచరణ ప్రణాళిక ఉండేలా కఠినంగా వ్యవహరించాలి. రవాణాశాఖ పట్ల ప్రజలు, ప్రభుత్వంలో గౌరవం పెంపొందించేలా ఉద్యోగులు పనిచేయాలి. సమర్థంగా పనిచేయండి.. నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు. అధికారులు ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికతో ప్రతి జిల్లాలో కఠినంగా వ్యవహరిస్తే రోడ్డు ప్రమాదాలను నియంత్రించవచ్చు. డీటీసీ, ఆర్టీవోలు ఇతర రవాణా శాఖ అధికారులు ఒక్కో జిల్లాలో మూడు బృందాలుగా ఏర్పాటు చేసుకొని నిరంతరం పర్యవేక్షించాలి. నిబంధనలు పాటించని స్లీపర్ బస్సులు, అందులో కార్గో సరుకులు తరలిస్తే కఠినంగా వ్యవహరించండి. స్కూల్ బస్ ఫిట్‌నెస్, హైర్ బస్ ఫిట్‌నెస్, ట్రక్కులు, టిప్పర్‌లు, లారీలు.. వాటి ఫిట్‌నెస్ పర్మిట్‌లపై యాక్షన్ ఎ÷-లాన్ సిద్ధం చేయాలి. రాబోయే రోడ్డు భద్రతా మాసంలో మరింత అవగాహన కల్పించాలని ఆదేశించారు.



# తేమ పేరుతో పత్తి రైతులను దోచుకుంటున్నారు

### సీసీఐ కొనుగోలు కేంద్రాల్లో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని కవిత ఆగ్రహం

ఆదిలాబాద్ **నవంబర్ 3 ప్రజావినికిడి,**

రాష్ట్రంలో పత్తి రైతుల పరిస్థితి దయనీయంగా మారిందని, తేమ పేరుతో కొనుగోలు కేంద్రాల్లో వారిని దారుణంగా మోసం చేస్తున్నారని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సీసీఐ) కేంద్రాల్లో అధికారులు సృష్టిస్తున్న ఇబ్బందుల వల్ల రైతులు గిట్టుబాటు ధర కోల్పోయి, ప్రైవేటు వ్యాపారులను ఆశ్రయించాల్సి వస్తోందని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు.ఆదిలాబాద్ జిల్లాలో చేపట్టిన 'జాగృతి జనం బాట' కార్యక్రమంలో భాగంగా ఆమె జిల్లా కేంద్రంలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. "తేమ సాకుతో సీసీఐ అధికారులు రైతులను ఇబ్బంది పెడుతున్నారు. దీంతో దిక్కులేక రైతులు తమ పంటను ప్రైవేటుకు అమ్ముకుంటున్నారు. ఈ ప్రాంతంలో బీజేపీకి చెందిన ఎంపీ, ఎమ్మెల్యేలు ఉన్నప్పటికీ రైతులకు ఎలాంటి ప్రయోజనం లేకుండా పోయింది" అని విమర్శించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జూబ్లీహిల్స్‌లో ప్రచారం ఆపి, తక్షణమే రైతుల సమస్యలపై దృష్టి సారించాలని హితవు పలికారు. తేమ శాతంతో సంబంధం లేకుండా పత్తిని గిట్టుబాటు ధరకు సీసీఐ కొనుగోలు చేసేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఆమె డిమాండ్ చేశారు.

అంతకుముందు ఆదిలాబాద్‌కు చేరుకున్న కవితకు తెలంగాణ జాగృతి నాయకులు, ఆదివాసీలు గుస్సాడీ నృత్యాలు, సంప్రదాయ వాయిద్యాలతో ఘన స్వాగతం పలికారు. జిల్లా కేంద్రంలోని ఆదివాసీల ఆరాధ్య దైవం కొమురం భీం విగ్రహానికి ఆమె పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం స్థానిక రైతులు, ఆదివాసీలతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ?

# బాధితులను ఆదుకోవాలి

(మొదటి పేజి తరువాయి)

. గాయపడిన వారికి మెరుగైన వైద్య సేవలు అందించాలని, మరణించిన వారి కుటుంబాలను ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకోవాలని ఆయన కోరారు.బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కూడా ఈ దుర్ఘటనపై దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. చేవెళ్ల మండలం ఖానాపూర్ స్టేజి వద్ద తాండూరు డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు ప్రమాదానికి గురైన తీరు కలచివేసిందని పేర్కొన్నారు. ఈ ప్రమాదంలో 19 మంది మృతి చెందడం, అనేక మంది గాయపడటం పట్ల సంతాపం ప్రకటించారు. గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందేలా చూడాలని, బాధితుల కుటుంబాలను ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.

# ప్రధాని దిగ్భ్రాంతి..

- **మృతుల కుటుంబాలకు ఎక్స్‌గ్రేషియో ప్రకటన**
- **తనను తీవ్రంగా కలచివేసిందన్న ఏపీ ముఖ్యమంత్రి**

**నవంబర్ 3 ప్రజావినికిడి,**

రంగారెడ్డి జిల్లాలో సోమవారం ఉదయం పెను విషాదం చోటుచేసుకుంది. చేవెళ్ల మండలం మీర్జాగూడ సమీపంలో ఆర్టీసీ బస్సు, కంకర లారీ ఢీకొన్న ఘటనలో 19 మంది ప్రయాణికులు దుర్మరణం చెందారు. ఈ ప్రమాదంలో పలువురు తీవ్రంగా గాయపడ్డారు. తాండూరు డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు, కంకర లోడుతో వెళుతున్న లారీ ఎదురెదురుగా ఢీకొనడంతో ఈ ఘోర దుర్ఘటన జరిగింది.ఈ ప్రమాద ఘటనపై ప్రధాని నరేంద్ర మోదీ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. రంగారెడ్డి జిల్లాలో జరిగిన రోడ్డు ప్రమాదం అత్యంత బాధాకరమని అన్నారు. మృతుల కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ప్రమాదంలో గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తున్నట్లు పేర్కొన్నారు.ఈ మేరకు ప్రధాని మోదీ ఎక్స్ (ట్విట్టర్) వేదికగా స్పందించారు. ప్రమాద మృతుల కుటుంబాలకు ప్రధానమంత్రి సహాయ నిధి నుంచి రూ. 2 లక్షల చొప్పున ఆర్థిక సాయం ప్రకటించారు. అదేవిధంగా గాయపడిన వారికి రూ. 50 వేల పరిహారం అందిస్తామని వెల్లడించారు. ప్రమాద వార్త తెలియగానే స్థానిక అధికారులు, పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. గాయపడిన వారిని సమీపంలోని ఆసుపత్రులకు తరలించారు.

**చంద్రబాబు దిగ్భ్రాంతి:** చేవెళ్లలో సోమవారం ఉదయం జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంపై ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ ప్రమాదంలో 19 మంది మరణించడం తనను తీవ్రంగా కలచివేసిందని ఆయన పేర్కొన్నారు. మృతుల కుటుంబాలకు ఆయన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని తెలంగాణ ప్రభుత్వాన్ని కోరారు.చేవెళ్ల రోడ్డు ప్రమాదంలో బస్సు, టిప్పర్ డ్రైవర్లు సహా 19 మంది మరణించగా.. 42 మంది గాయపడ్డారు. క్షతగాత్రులకు చేవెళ్ల ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స అందిస్తున్నారు. ఇందులో 20 మంది పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం. దీంతో మెరుగైన వైద్యం కోసం అధికారులు వారిని హైదరాబాద్‌లోని నిమ్స్, గాంధీ ఆస్పత్రులకు తరలించారు.

# రేవంత్ రెడ్డీ, నువ్వెంత..

(మొదటి పేజి తరువాయి)

మాగంటి సునీత ఒక ఆడపిల్ల అని, ఆమె కష్టమొచ్చి చెప్పుకుంటే, బయటకు వస్తుందా అని కాంగ్రెస్ నేతలు ప్రశ్నిస్తున్నారని, కానీ ఆమెకు తామంతా అండగా ఉంటామని కేటీఆర్ స్పష్టం చేశారు. కేసీఆర్, విష్ణువర్ధన్ రెడ్డి, తాను ఆమెకు అండగా ఉంటామని ఆయన భరోసా ఇచ్చారు. పక్కనే తెలంగాణ భవన్ ఉందని, అర్ధరాత్రి ఫోన్ చేసినా అర్ధగంటలో మీ ముందు ఉంటామని, కాంగ్రెస్ నాయకులు వచ్చి గూండాగిరి చేస్తే గల్లా పట్టి నిలదీస్తామని కేటీఆర్ హెచ్చరించారు.ఎవరూ భయపడాల్సిన అవసరం లేదని ఆయన అన్నారు. ఓటు వేయకుంటే పథకాలు రద్దు చేస్తామని రేవంత్ రెడ్డి బెదిరిస్తున్నారని, అది రేవంత్ రెడ్డి సొంత డబ్బుతో ఇస్తున్నారా అని ప్రశ్నించారు. హైడ్రా బాధితులను చూస్తే ప్రతి ఒక్కరి కళ్ల వెంట నీళ్లు వస్తాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. హైడ్రా పేరుతో వేలాది మంది పేదల ఇళ్లను కూల్చివేశారని ఆయన మండిపడ్డారు. హైడ్రా అనే రాక్షసి మాయం కావాలంటే కారు గుర్తుకు ఓటేసి సునీతను గెలిపించాలని ఆయన ప్రజలను కోరారు.

కేసీఆర్ తిరిగి ఈ రాష్ట్రానికి నాయకత్వం వహించాలని ప్రజలు కోరుకుంటున్నారని కేటీఆర్ తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఒక్కరిని కూడా మోసం చేయకుండా విడిచిపెట్టదని ఆయన విమర్శించారు. కాంగ్రెస్ హామీలు ఇచ్చి రెండేళ్లు గడుస్తున్నా ఇంకా అమలు చేయడం లేదని కేటీఆర్ అన్నారు. రేవంత్ రెడ్డికి ఒక్క అవకాశం ఇచ్చినందుకు పేదల ఇళ్లు కూలగొట్టారని ఆయన ఆరోపించారు.

# బస్సు ప్రమాదంలో పోస్ట్‌మార్టమ్ పూర్తి

### బంధువులకు శవాలు అప్పగింత

రంగారెడ్డి,**నవంబర్ 3ప్రజావినికిడి,**రంగారెడ్డి జిల్లా చేవెళ్లలో సోమవారం ఘోర రోడ్డు ప్రమాదం ఘటనలో మృతులకు శవపరీక్ష పూర్తి చేసి బంధువులకు అప్పగించారు. ఈ ఘటనలో ఆర్టీసీ బస్సు, టిప్పర్ డ్రైవర్లతో పాటు 19 మంది మృతిచెందగా.. 20 మంది తీవ్రంగా గాయపడ్డారు. మృతుల్లో 10 మంది మహిళలు, 8 మంది పురుషులు, ఒక చిన్నారి ఉన్నారు. ఖానాపూర్ గేట్ దగ్గర ఆర్టీసీ బస్సును టిప్పర్ ఢీకొనడంతోనే ఈ ప్రమాదం జరిగింది. క్షతగాత్రులను చేవెళ్ల ప్రభుత్వ, ప్రైవేట్ ఆస్పత్రులకు తరలించారు. మృతుల్లో ఎక్కువగా తాండూరు వాసులు ఉన్నారు. అయితే, చేవెళ్ల ప్రభుత్వాస్పత్రిలో 18 మంది మృతదేహాలకు పోస్టుమార్టం పూర్తి అయింది. తాండూరు, వికారాబాద్, గాంధీ, ఉస్మానియా వైద్యులు మృతదేహాలకు పోస్టుమార్టం నిర్వహించారు. పోస్టుమార్టం అనంతరం కుటుంబ సభ్యులకు మృతదేహాలు అప్పగించారు. మృతదేహాలని వారి స్వస్థలాలకి పంపించారు. నాగమణి మృతదేహం కర్ణాటకలోని భానూర్‌కు తరలించారు. అనూష, సాయిప్రియ, నందిని, నజీర్ అహ్మద్, విద్యార్థి అఖిల మృతదేహాలని తాండూరుకు పంపించారు. అలాగే, కల్పన, గుణమ్మ మృతదేహాలు హైదరాబాద్ బోరబండకు.. తారిబాయి మృతదేహం గంగారం తండాకు తరలించారు.

# టిప్పర్ అతి వేగం వల్లే

(మొదటి పేజి తరువాయి)

ఆర్టీసీ బస్సు పూర్తి ఫిట్‌నెస్‌తో ఉందని, డ్రైవర్ సర్వీసు రికార్డులో గతంలో ఎలాంటి ప్రమాదాలు లేవని వెల్లడించింది. టిప్పర్ డ్రైవర్ నియంత్రణ కోల్పోయినట్లు ప్రత్యక్ష సాక్షులు చెప్పారని పేర్కొంది. టిప్పర్ బలంగా ఢీకొనడంతో బస్సు ముందు భాగంతో పాటు ఎడమవైపు భాగం పూర్తిగా ధ్వంసమైందని తెలిపింది.

ఢీకొట్టిన టిప్పర్ బస్సు వైపు ఒరిగిపోవడంతో, అందులోని కంకర ప్రయాణికులపై పడి ఊపిరాడక మృతి చెందారని వెల్లడించింది. విషయం తెలియగానే ఆర్టీసీ అధికారులు సంఘటన స్థలానికి చేరుకుని సహాయక చర్యలను ముమ్మరం చేశారని తెలిపింది.

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక



## జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి చేతుల మీదుగా బాలానగర్, ఉడిత్యాల

# గ్రామలో వరి-మక్కల కొనుగోలు కేంద్రాల ప్రారంభం





**ప్రజావినికిడి,(జడ్చర్ల):** నియోజకవర్గం లోని బాలానగర్ మండల కేంద్రంలో అదేవిధంగా ఉడితేల గ్రామంలో ఏర్పాటు చేసిన వరి మరియు మక్కల కొనుగోలు కేంద్రాలను నేడు జడ్చర్ల శాసనసభ్యులు జనంపల్లి అనిరుధ్ రెడ్డి ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ,రైతులు ఎటువంటి ఇబ్బందులు లేకుండా తమ పంటలను ప్రభుత్వ నిర్ణయించిన కనీస మద్దతు ధరకు విక్రయించేందుకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు.కొనుగోలు కేంద్రాల్లో తూకాలు,ధాన్యం రవాణా,చెల్లింపుల వ్యవస్థలను పారదర్శకంగా నిర్వహించేందుకు అధికారులను ఆదేశించినట్లు తెలిపారు.

రైతుల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని,ప్రతి రైతు ధాన్యం మక్కకు సరైన ధర అందేలా చూడటం తమ బాధ్యతగా భావిస్తున్నామని ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి అన్నారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ గుమ్మల్ల అశ్విని,రాజేష్ రెడ్డి,మంచిరేవుల సాయి కృష్ణ, నందీశ్వర్,కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మృతుల కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుంది..

### షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్..

### చేవెళ్ల ఘటనపై షాద్ నగర్ ఎమ్మెల్యే స్పందన..




**ప్రజావినికిడి,(షాద్ నగర్):**
రంగారెడ్డి జిల్లా చేవెళ్ల మండలం మీర్జాగూడ దగ్గర ఆర్టీసీ బస్సు టిప్పర్ ఢీకొన్న ఘోర ప్రమాదంలో 20 మందికి పైగా దుర్మరణం పాలైన ఘటనపై రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ ఎమ్మెల్యే రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.వారి కుటుంబాలకు సంతాపాన్ని ప్రకటించారు. మరణించిన వారి కుటుంబాలను ఆర్థికంగా ఆదుకోవడంతో పాటు గాయపడిన ప్రయాణికులకు మెరుగైన వైద్య సదుపాయం అందించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ద్వారా ప్రభుత్వాన్ని కోరారు. మృతుల కుటుంబాలకు శంకర్ తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు.ఈ సంఘటన జరగడం బాధాకరమని అనేకమంది పేదలు బస్సుల్లో ప్రయాణిస్తారని టిప్పర్ ఢీకొనడం ద్వారా బస్సులో ప్రయాణిస్తున్న నిరుపేదలు చనిపోయారని వారికి ప్రభుత్వం అండగా నిలుస్తుందని ఎమ్మెల్యే శంకర్ భరోసా ఇచ్చారు.

## నేటి నుండి నిరాహార దీక్షలు చేపట్టండి

### -ఆర్.కృష్ణయ్య పిలుపు



**ప్రజావినికిడి, (హిమాయత్ నగర్):**
స్థానిక సంస్థలలో 42 శాతం రిజర్వేషన్ల సాధనకై రాష్ట్ర వ్యాప్తంగా పట్టణ, జిల్లా,గ్రామ, నియోజకవర్గ కేంద్రాలలో బీసీ సంఘాలు,కుల సంఘాలు,ప్రజా సంఘాలతో కలిసి నేటి నుండి నిరాహార దీక్షలను చేపట్టాలని తెలంగాణ రాష్ట్ర బీసీ జేఏసీ చైర్మన్ ఆర్ కృష్ణయ్య పిలుపునిచ్చారు. బీసీలు మిలటెంట్ ఉద్యమాలు చేపడితేనే రిజర్వేషన్లను సాధించుకుంటామని ధీమా వ్యక్తం చేశారు. హైదరాబాద్ ప్రెస్ క్లబ్ లో బిసి సంఘం రాష్ట్ర కార్యదర్శి ఎత్తరి భీమ్ రాజ్, బీసీ వర్కింక్ ప్రసిడెంట్ నీలం వెంకటేశ్ అధ్యక్షతన విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆర్ కృష్ణయ్య మాట్లాడుతూ,76 ఏండ్ల స్వాతంత్ర్యం తర్వాత కూడా మెజారిటీ ప్రజలైన బీసీలకు న్యాయం జరుగడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.రాజ్యాంగాన్ని 130 సార్లు సవరణ చేశారు.56 శాతం బీసీల కోసం ఒక్కసారి కూడా రాజ్యాంగాన్ని సవరించలేకపోవడం దుర్మార్గమన్నారు. అనేక పోరాటాలు చేసి బీసీలు 42 శాతం సాధిస్తే రెడ్డి జాగృతి వారు కోర్టులలో కేసులు వేసి ఆపివేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.గత నెల 18న రాష్ట్ర వ్యాప్తంగా బంద్ నిర్వహించడంతో ప్రభుత్వం రాజ్యాంగ బద్ధమైన బీసీల వాటా బీసీలకు ఇవ్వాలని హితవు పలికారు. జనాభా ప్రకారం విద్యా,ఉద్యోగ రిజర్వేషన్లతో పాటు స్థానిక రిజర్వేషన్లకు కల్పించే సమస్యకు శాశ్వత పరిష్కారం లభించడానికి రాజ్యాంగ సవరణ జరుగాలని ఆర్ కృష్ణయ్ డిమాండ్ చేశారు.లేని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా సమ్మెలు,నిరాహార దీక్షలను చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మొగస్ నాగేష్,లక్ష్మణ్,మోడీ రాందేవ్,నరేష్‌గౌడ్, బోయ గోపి,కిషోర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు సీఎం సహాయనిధి ఒకవరం

### ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ చేసిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్





**ప్రజా వినికిడి,(షాద్ నగర్):**పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో నియోజకవర్గంలోని వివిధ మండలాలకు చెందిన 74 మంది లబ్ధిదారులకు మొత్తం రూ.30,06,000 విలువ గల ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను ప్రజా ప్రతినిధులతో కలిసి స్వయంగా పంపిణీ చేశారు.

సోమవారం ఏర్పాటు చేసిన కార్యక్రమం సందర్భంగా ఎమ్మెల్యే శంకర్ మాట్లాడుతు ప్రజల ఆరోగ్యం కాపాడటం, పేదలకు ఆర్థిక భరోసా కల్పించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యం. అనారోగ్యంతో బాధపడుతున్న పేద కుటుంబాలకు సీఎం సహాయనిధి నిజమైన వర ప్రధాయిని.ఇప్పటి వరకు వందలాది కుటుంబాలు ఈ పథకం ద్వారా లబ్ధి పొందాయి. ప్రతి అర్హుడికి సహాయం అందేలా నిరంతరం కృషి చేస్తాను అని పేర్కొన్నారు. చెక్కులు అందుకున్న లబ్ధిదారులు ఆనందం వ్యక్తం చేస్తూ ఈ ఆర్థిక సహాయం మా కుటుంబానికి పెద్ద ఊరటను ఇచ్చింది.చికిత్స ఖర్చుల భారాన్ని తగ్గించినందుకు ఎమ్మెల్యేకి, రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు అని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్ బాబర్ అలీ ఖాన్, కొందుర్గ్ మండలం పార్టీ అధ్యక్షుడు కృష్ణా రెడ్డి,ఫరూఖ్ నగర్ మండలం పార్టీ అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి, చౌదర్ గూడెం మండలం పార్టీ అధ్యక్షుడు రాజు, పట్టణ అధ్యక్షుడు కొంకళ్ళ చెన్నయ్య, సీనియర్ నాయకుడు అగ్గనూర్ బస్వ%శీ%,చెంది తిరుపతి రెడ్డి,బాలరాజ్ గౌడ్,వెంకట్ రాం రెడ్డి,, ముబారక్ అలీ ఖాన్, రఘు నాయక్,రవి కుమార్,గోపాల్, మాధవలు యాదవ్,శ్రీనివాస్, ఆంజనేయులు,కె,కె కృష్ణ,సత్యనారాయణ రెడ్డి, లింగారెడ్డిగూడెం అశోక్,సోలిపూర్ అనిల్,శ్రీధర్ గౌడ్,మసూద్ ఖాన్,శ్రీనివాస్,శ్రీను నాయక్,గంగా మోని సత్తయ్య,తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల ఆందోళన వెనుక అసలు ఏం జరిగింది..?

**వేధింపులు ప్రిన్సిపాల్ వి.. అపవాదు ప్రభుత్వానికా..?**


**ప్రిన్సిపల్ టార్గెట్ సముచితమే.. మరి ప్రభుత్వాన్ని టార్గెట్ చేస్తున్నది ఎవరు..?**

**సాంఘిక సంక్షేమ గురుకుల డిగ్రీ కళాశాల విద్యార్థుల ఆందోళన పై ఆరా..**

**షాద్ నగర్ లో ఆరా తీస్తున్న ఇంటెలిజెన్స్ పోలీసు వర్గాలు..**

**ఘటనపై షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ సీరియస్..**

**ప్రజావినికిడి,(షాద్ నగర్):**
షాద్ నగర్ పట్టణ కేంద్రంలో నిర్వహిస్తున్న నాగర్ కర్నూల్ ప్రభుత్వ సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల డీ గ్రీ కళాశాల ఆందోళన వ్యవహారంపై అన్ని వైపుల విచారణ కొనసాగుతోంది. కళాశాల ప్రిన్సిపల్ శైలజ అక్రమాల వేధింపుల పర్యవసానం విద్యార్థినిలు వందలాదిగా రోడ్లపైకి వచ్చి ఆందోళన చేయడం వెనుక వారిని పక్కదారి పట్టించే ప్రయత్నం ఎవరు చేశారన్నదానిపై ఇప్పుడు ఆరా తీస్తున్నారు. ఓవైపు శాంతిభద్రతలకు అంతరాయం కలిగించే విధంగా విద్యార్థులు పెద్ద ఎత్తున ఆగ్రహం ప్రదర్శిస్తూ ఓవైపు పోలీసు సిబ్బందిపై దాడి చేసే స్థాయికి ఉసిగొలిపిన వారు ఎవరే ఉంటారని ప్రభుత్వ ఇంటెలిజెన్స్ వర్గాలు కూడా ఆరా తీస్తున్నాయి. విద్యార్థులు ఏకంగా రోడ్లపై పరుగులు తీస్తున్న క్రమంలో ఎవరికైనా ఏమైనా జరిగితే దాని బాధ్యత ఎవరు భరించాలి? అదేవిధంగా కళాశాలలో ప్రిన్సిపల్ శైలజ తో పాటు ఆమెకు కొమ్ముకాస్తున్న కొంతమంది లెక్చరర్ల వ్యవహారంపై కూడా విద్యార్థులు ఆరోపణలు చేయడం వీటిని చెబుతూనే మరోవైపు ఆందోళనలో ప్రభుత్వం వైపు విమర్శనాత్మకంగా దారి మళ్లించడం ఈ ధర్నాలు ఎవరెవరు పాల్గొన్నారు క్రమంలో పోలీసులు అధికార పార్టీ వర్గాలు ఆరా తీస్తున్నాయి. ఈ ఘటనపై స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ సైతం విస్మయం వ్యక్తం చేశారు. ప్రిన్సిపల్ వేధింపులు అక్రమాలు చెబుతున్న విద్యార్థులు ఏకంగా ప్రభుత్వంపై కూడా విమర్శలు ఎందుకు చేయాల్సి వచ్చింది అన్న దానిపై కూడా ఆరా తీస్తున్నారు. అసలు విద్యార్థులు రోడ్లపైకి ఒక్కసారిగా వచ్చి శాంతి పద్ధతులను సైతం లెక్కచేయకుండా ప్రిన్సిపల్ అంశాన్ని ఈ విధంగా బయటపెట్టి పెట్టి న్యాయం కోసం పోరాడడం బాగానే ఉన్నప్పటికీ ఆకస్మికంగా అంతమంది విద్యార్థులు చిన్నారులు రోడ్లపైకి వస్తే ఓవైపు ఇతరులకు ఇబ్బంది ఎదురవడమే కాకుండా గంటల తరబడి ట్రాఫిక్ జామ్ తో వాహనాలు నిలిచిపోవడం లేదా ఏదైనా శ్రుతిమించిన సంఘటనలు జరిగి ఉంటే పరిస్థితి ఎక్కడికి దారి తీసేది అని పాలకవర్గాలు సైతం అంతర్గత విచారణ కొనసాగిస్తున్నాయి. వాస్తవానికి షాద్ నగర్ నియోజకవర్గానికి ఈ డిగ్రీ కళాశాల నిర్వహణకు ఎలాంటి సంబంధం లేదు కేవలం ఇక్కడ భవనం మాత్రమే కొనసాగుతుంది అధికారులు పర్యవేక్షణ అంత నాగర్కర్నూల్ జిల్లాకు సంబంధించిన వ్యవహారమే తప్ప ఇక్కడ పూజకు పుల్లంతయిన సంబంధం ఉండదు. మరి కేవలం విద్యార్థులు రోడ్లపైకి ఇక్కడికి వచ్చి ఇంత పెద్ద ఎత్తున ధర్నాలకు ఉసిగొల్పడం వారి వెనుక ఎవరు ఉండి ఈ తతంగాన్ని నడిపించారు కళాశాలలో ఎవరైనా ఉపాధ్యాయ వర్గాలు మరి కొంతమంది దీనిని ప్రోత్సహించారా లేక విద్యార్థుల తల్లిదండ్రులు ప్రోత్సహించారా లేక ప్రతిపక్షాల కుట్ర ఏమైనా ఉందా అనే కోణంలో ఇంటెలిజెన్స్ వర్గాలు ఆరా తీస్తున్నాయి. ఈ ఘటనపై ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ సైతం వివరాలు అడిగి తెలుసుకున్నారు.




ఒకవేళ ప్రిన్సిపల్ పొరపాటు అని తేలితే ప్రభుత్వ పరంగా చర్యలు తీసుకునేందుకు అధికారులు వెనుకాడకూడదని భావిస్తున్నారు. ఇదిలా ఉండగా పోలీస్ శాఖ కూడా కళాశాలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశారు. నిన్న జరిగిన సంఘటన పట్ల స్థానిక ఏసిపి లక్ష్మీనారాయణ సిఐ విజయ్ కుమార్ సైతం కళాశాలకు వెళ్లి పరిస్థితులను పరిశీలించారు అనేకమంది విద్యార్థులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఇదిలా ఉండగా గతంలో షాద్ నగర్ నియోజకవర్గంలో ఆయా పాఠశాల విద్యా వ్యవస్థల సంస్థల తీరుతెన్నులపై స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అనేక పర్యాయాలలో సమీక్ష సమావేశాలు సిబ్బందితో నిర్వహించిన సంగతి విధితమే. ఎప్పటికప్పుడు విద్యా సంస్థల నిర్వహణ తీరుపై ఎమ్మెల్యే శంకర్ ప్రత్యేకంగా చొరవ తీసుకుంటూ ఉంటారు.అయితే నాగర్ కర్నూల్ సాంఘిక సంక్షేమ శాఖ గురుకుల డిగ్రీ కళాశాల వ్యవహారం ఇక్కడ స్థానికంగా తలనొప్పిగా మారడం పట్ల ఆరా తీయాల్సిన పరిస్థితి నెలకొంది.. ప్రభుత్వ ఇంటెలిజెన్స్ వర్గాలు కూడా ఆరా తీస్తున్నాయి. విద్యార్థులు ఏకంగా రోడ్లపై పరుగులు తీస్తున్న క్రమంలో ఎవరికైనా ఏమైనా జరిగితే దాని బాధ్యత ఎవరు భరించాలి? అదేవిధంగా కళాశాలలో ప్రిన్సిపల్ శైలజ తో పాటు ఆమెకు కొమ్ముకాస్తున్న కొంతమంది లెక్చరర్ల వ్యవహారంపై కూడా విద్యార్థులు ఆరోపణలు చేయడం వీటిని చెబుతూనే మరోవైపు ఆందోళనలో ప్రభుత్వం వైపు విమర్శనాత్మకంగా దారి మళ్లించడం ఈ ధర్నాలు ఎవరెవరు పాల్గొన్నారు క్రమంలో పోలీసులు అధికార పార్టీ వర్గాలు ఆరా తీస్తున్నాయి.ఈ ఘటనపై స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ సైతం విస్మయం వ్యక్తం చేశారు. ప్రిన్సిపల్ వేధింపులు అక్రమాలు చెబుతున్న విద్యార్థులు ఏకంగా ప్రభుత్వంపై కూడా విమర్శలు ఎందుకు చేయాల్సి వచ్చింది అన్న దానిపై కూడా ఆరా తీస్తున్నారు. అసలు విద్యార్థులు రోడ్లపైకి ఒక్కసారిగా వచ్చి శాంతి పద్ధతులను సైతం లెక్కచేయకుండా ప్రిన్సిపల్ అంశాన్ని ఈ విధంగా బయటపెట్టి పెట్టి న్యాయం కోసం పోరాడడం బాగానే ఉన్నప్పటికీ ఆకస్మికంగా అంతమంది విద్యార్థులు చిన్నారులు రోడ్లపైకి వస్తే ఓవైపు ఇతరులకు ఇబ్బంది ఎదురవడమే కాకుండా గంటల తరబడి ట్రాఫిక్ జామ్ తో వాహనాలు నిలిచిపోవడం లేదా ఏదైనా శ్రుతిమించిన సంఘటనలు జరిగి ఉంటే పరిస్థితి ఎక్కడికి దారి తీసేది అని పాలకవర్గాలు సైతం అంతర్గత విచారణ కొనసాగిస్తున్నాయి. వాస్తవానికి షాద్ నగర్ నియోజకవర్గానికి ఈ డిగ్రీ కళాశాల నిర్వహణకు ఎలాంటి సంబంధం లేదు కేవలం ఇక్కడ భవనం మాత్రమే కొనసాగుతుంది అధికారులు పర్యవేక్షణ అంత నాగర్కర్నూల్ జిల్లాకు సంబంధించిన వ్యవహారమే తప్ప ఇక్కడ పూజకు పుల్లంతయిన సంబంధం ఉండదు. మరి కేవలం విద్యార్థులు రోడ్లపైకి ఇక్కడికి వచ్చి ఇంత పెద్ద ఎత్తున ధర్నాలకు ఉసిగొల్పడం వారి వెనుక ఎవరు ఉండి ఈ తతంగాన్ని నడిపించారు కళాశాలలో ఎవరైనా ఉపాధ్యాయ వర్గాలు మరి కొంతమంది దీనిని ప్రోత్సహించారా లేక విద్యార్థుల తల్లిదండ్రులు ప్రోత్సహించారా లేక ప్రతిపక్షాల కుట్ర ఏమైనా ఉందా అనే కోణంలో ఇంటెలిజెన్స్ వర్గాలు ఆరా తీస్తున్నాయి.ఈ ఘటనపై ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ సైతం వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఒకవేళ ప్రిన్సిపల్ పొరపాటు అని తేలితే ప్రభుత్వ పరంగా చర్యలు తీసుకునేందుకు అధికారులు వెనుకాడకూడదని భావిస్తున్నారు.ఇదిలా ఉండగా పోలీస్ శాఖ కూడా కళాశాలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశారు.నిన్న జరిగిన సంఘటన పట్ల స్థానిక ఏసిపి లక్ష్మీనారాయణ సిఐ విజయ్ కుమార్ సైతం కళాశాలకు వెళ్లి పరిస్థితులను పరిశీలించారు అనేకమంది విద్యార్థులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఇదిలా ఉండగా గతంలో షాద్ నగర్ నియోజకవర్గంలో ఆయా పాఠశాల విద్యా వ్యవస్థల సంస్థల తీరుతెన్నులపై స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అనేక పర్యాయాలలో సమీక్ష సమావేశాలు సిబ్బందితో నిర్వహించిన సంగతి విధితమే. ఎప్పటికప్పుడు విద్యా సంస్థల నిర్వహణ తీరుపై ఎమ్మెల్యే శంకర్ ప్రత్యేకంగా చొరవ తీసుకుంటూ ఉంటారు.అయితే నాగర్ కర్నూల్ సాంఘిక సంక్షేమ శాఖ గురుకుల డిగ్రీ కళాశాల వ్యవహారం ఇక్కడ స్థానికంగా తలనొప్పిగా మారడం పట్ల ఆరా తీయాల్సిన పరిస్థితి నెలకొంది.

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక



## మంత్రి పొన్నం ప్రభాకర్ చేత కేక్ కటింగ్ తో పుట్టినరోజు వేడుకలు చేసుకున్న చోప్పవరపు పవన్



**ప్రజావినికిడి,(హైదరాబాద్):** పవన్ చోప్పవరపు తనజన్మదినాన్ని పురస్కరించుకొని తెలంగాణ రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మంత్రి పవన్ ను సన్మానించి కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.పార్టీ రాజకీయాలకు అతీతంగా యువతలో సేవాస్ఫూర్తి,సామాజిక బాధ్యతను పెంపొందించేందుకు ప్రోత్సహించే పొన్నం ప్రభాకర్ పవన్ చేస్తున్న ప్రజాహిత కార్యక్రమాలను అభినందించారు.పవన్ చోప్పవరపు మాట్లాడుతూ,మంత్రి పొన్నం ప్రభాకర్ ఆశీస్సులు నా జీవితంలో ఒక గొప్ప ప్రేరణ.ఆయన చూపుతున్న మార్గదర్శకత్వం నాకు సేవా పథంలో ముందుకు సాగడానికి మరింత ఉత్సాహాన్నిస్తుందని అన్నారు.సమాజానికి ఉపయోగపడే ప్రతి కార్యక్రమంలోనూ నా వంతు కృషి కొనసాగిస్తాను అని ఆశభావం వ్యక్తం చేసారు.ద

## బీసీలకు 42శాతం రిజర్వేషన్ కచ్చితంగా కల్పించాలి

**బీసీ జేఏసి వర్కింగ్ ప్రెసిడెంట్ తోటకూరి శ్రీకాంత్ గౌడ్**



**ప్రజావినికిడి,(వాజేడు):నవంబర్ 4,**
ములుగు,బీసీలకు 42శాతం రిజర్వేషన్ కల్పించాలని,బీసీ జేఏసీ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు అంబేద్కర్ విగ్రహం వద్ద నవంబర్ 6న బీసీ జేఏసీ ములుగు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మౌన దీక్ష నిర్వహించటం జరుగుతుందని,బీసీ జేఏసీ వర్కింగ్ ప్రెసిడెంట్ తోటకూరి శ్రీకాంత్ గౌడ్ అన్నారు.సోమవారం జిల్లా కేంద్రంలో జరిగిన సమావేశంలో మాట్లాడుతూ,బీసీల 42 శాతం హక్కు కోసం వివిధ మండలలు, గ్రామాల నుండి బీసీ ప్రజలు ప్రతి ఒక్కరు తరలిరావాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో బీసీ జేఏసీ జిల్లా అధ్యక్షులు ముంజాల బిక్షపతి గౌడ్,మల్లంపల్లి మండల సాధన సమితివ్యవస్థాపక కు అధ్యక్షులు గోల్కొండ రాజు యాదవ్, సంఘం జిల్లా నాయకులు సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ వైఫల్యాలతోనే బిఆర్ఎస్ గెలుపు ఖాయం..

**బిఆర్ఎస్ పులిట్ బ్యూరో సభ్యులు సయ్యద్ ఇబ్రహీం..**

**జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో కేటీఆర్ తో కలిసి ప్రచారం..**



**ప్రజావినికిడి,(షాద్ నగర్):**
జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల నేపధ్యంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు క్లస్టర్ 2 ఇంచార్జ్ సయ్యద్ ఇబ్రహీం ఆధ్వర్యంలో షేక్ పేట్ దివిజన్ లోని ఆదిత్య ఇంప్రెస్ టవర్స్ (కాలనీ)లో కార్నర్ మీటింగ్ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమం లో ముఖ్యఅతిథిగా బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు పాల్గొన్నారు.ఈ సందర్భంగా టిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్,సయ్యద్ ఇబ్రహీం మాట్లాడుతూ, జూబ్లీహిల్స్ నియోజకవర్గం బి ఆర్ ఎస్ పార్టీ అభ్యర్థి మాగంటి గోపీనాథ్ భార్య మాగంటి గోపీనాథ్ సునీతకు కారు గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ రేవంత్ సర్కార్ వైఫల్యాలను గుర్తిస్తూ బిఆర్ఎస్ పార్టీ హయాంలో జరిగిన అభివృద్ధి గురించి వివరించారు. ఈ టవర్స్ బిల్డింగ్లలో దాదాపుగా 1685 ఓటర్స్ నివసించడం విశేషం ఈ కార్యక్రమంలో మాజీ మంత్రులు ఎమ్మెల్యేలు మాజీ ఎమ్మెల్యేలు బి ఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మైనారిటీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున అపార్ట్మెంట్స్ టవర్స్ కాలనీ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ప్రకృతితో సన్నిహితంగా విద్యార్థుల ఫీల్డ్ ట్రిప్‌లో పాల్గొన్న మాదిరి ప్రిథ్వీరాజ్





**ప్రజావినికిడి,(పటాన్చెరు):** పటాన్‌చెరు జె.పి. ఫార్మ్‌లో సేంద్రియ వ్యవసాయ అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది.ఈ కార్యక్రమంలో యూరోకిడ్జ్ స్కూల్ విద్యార్థులు ఫీల్డ్ ట్రిప్‌లో పాల్గొని సేంద్రియ పద్ధతుల్లో పంటల పెంపకం, సహజ ఎరువుల వినియోగం వంటి అంశాలను ప్రత్యక్షంగా నేర్చుకున్నారు.ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన స్కూల్ యాజమాన్యం మహేష్ ని మాదిరి ప్రిథ్వీరాజ్ అభినందించారు. విద్యార్థులకు సేంద్రియ వ్యవసాయం ప్రాముఖ్యత, పర్యావరణ పరిరక్షణ అవసరంపై అవగాహన కల్పించారు.ఈ ఫీల్డ్ ట్రిప్ ద్వారా విద్యార్థుల్లో ప్రకృతి పట్ల ప్రేమ,పర్యావరణ చైతన్యం సుస్థిర వ్యవసాయంపై అవగాహన కలిగి ఉండాలని ప్రిథ్వీరాజ్ సూచించారు.

# శాంతియుతంగా ఐటిడిఎ ముట్టడి

**ఆదివాసి ప్రజాసంఘాల ఆధ్వర్యంలో**

**చలో ఏటూరు నాగారం ప్రోగ్రాంలో వేల మందితో భారీ ర్యాలీ,మహా ధర్నా ప్రదర్శన**



హై జంక్షన్ నుండి ర్యాలీగా వస్తున్న ఆదివాసీలు.




ఐటిడిఎ ముందు దర్న లో

**ప్రజావినికిడి,(వాజేడు):నవంబర్ 4**
గత వారం రోజులుగా ఆదివాసీ సంఘాలు తలపెట్టిన చలో ఐటిడిఎ,ఏటూరునాగారం విజవంతం అయిందని ఆదివాసీ సంఘల జెఏసి హర్షం వ్యక్తం చేసాయి సుమారు 20 నుంచి 25 వేల మంది ఆదివాసీలు స్వచ్ఛందంగా పాల్గొన్నారు అని ఇంటిలిజెంట్ నిఘా వర్గాల అంచనా కనీవినీ ఎరగని రీతిలో ఇంటిలిజెన్స్ నిగవర్గాల అంచనాలు తారుమారు అయ్యి ఎక్కడపడితే అక్కడ వేలమంది పచ్చజెండాలతో కిక్కిరిసిపోయిన ఏటూరునాగారం ఐటిడిఏ ప్రాంగణం శాంతియుత పద్ధతిలో ధర్నా నిర్వహించిన ఆదివాసి సంఘాలుఆదివాసీల సమస్యలు వినడానికి వచ్చి ముఖ ముఖి గా విన్న ఐటిడిఎ పిఓ ఏటూరు నాగారం వారు,సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్తానని హామీఇది కదా ఆదివాసి ప్రవాహం.ఆదివాసి ప్రజా సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ జేఏసీ నేతలు అగ్ర భాగాన ఉండి ఏటూరు నాగారం లో కదం తొక్కారు.ఈ సందర్భంగా ఆదివాసీ సంఘాలు,ఆదివాసీ ప్రజానికానికి నాయకులు కృతజ్ఞతలు తెలియజేసారు

## ప్రజావాణి ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలి.

**జిల్లా అదనపు కలెక్టర్ చంద్రారెడ్డి ఆదేశాలు..**



**ప్రజావినికిడి,(రంగారెడ్డి):**సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ చంద్రా రెడ్డి,డీఆర్ఓ సంగీత,వివిధ శాఖల జిల్లా అధికారులు,మున్సిపల్ అధికారులు,మండల తహశీల్దారులు,కలెక్టరేట్ సూపరింటెండెంట్లు పాల్గొన్నారు.ఈ కార్యక్రమం ప్రారంభానికి ముందు,ఉదయం చేవెళ్ల మండలం మీర్జాగూడ వద్ద జరిగిన బస్సు ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన వారికి అధికారులు రెండు నిమిషాల మౌనం పాటించి నివాళ్లు అర్పించారు.తరువాత సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని సమవేశ మందిరంలో ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు.ప్రజల నుండి స్వీకరించిన ఫిర్యాదులను జిల్లా అదనపు కలెక్టర్ చంద్రా రెడ్డి,డీఆర్ఓ సంగీతతో కలిసి స్వీకరించారు.
ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ చంద్రా రెడ్డి మాట్లాడుతూ,ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రజావాణి వేదిక ముఖ్యమైనది.ప్రతి సోమవారం ప్రజల నుండి వచ్చే ఫిర్యాదులను శాఖల వారీగా సమీక్షించి,వాటి పరిష్కారానికి అధికారులు ప్రాధాన్యత ఇవ్వాలి. అర్జీలు పెండింగ్‌లో ఉంచకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని సూచించారు.సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 25 ఫిర్యాదులు అందినట్లు తెలిపారు.వాటిలో రెవెన్యూ శాఖకు 15,ఇతర శాఖలకు 10 ఫిర్యాదులు చేరినట్లు పేర్కొన్నారు.ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి సంగీత,వివిధ శాఖల జిల్లా అధికారులు,మున్సిపల్ అధికారులు,మండల తహశీల్దారులు,కలెక్టరేట్ సూపరింటెండెంట్లు తదితరులు పాల్గొన్నారు.

## చేవెళ్ల బస్సు ప్రమాదంలో అనాథలైన ఇద్దరు చిన్నారులు.

**బస్సు ప్రమాదంలో మృతిచెందిన చిన్నారుల తల్లిదండ్రులు బందప్ప,లక్ష్మీ.**



**ప్రజావినికిడి,(చేవెళ్ల):**అమ్మా,నాన్న ఇక కనిపించరా.. మమ్మల్ని చూసేదెవరు.ఇద్దరు కూతుళ్ల రోదన చూస్తే కన్నీరే...చేవెళ్ల బస్సు ప్రమాదంలో 21 మంది మరణించారు.ఈ బస్సు ప్రమాదంలో 20 మందికి పైగా గాయపడ్డారు.బాధిత కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు ఈ దుర్ఘటనపై చేవెళ్ల పోలీసులు కేసు నమోదు చేశారు.అయితే,చేవెళ్ల బస్సు ప్రమాదం ఎన్నో కుటుంబాల్లో విషాదాన్ని నింపింది.తాండూరు మండలం హాజీపూర్‌కు చెందిన లక్ష్మీ, బందెప్ప దంపతులను బస్సు ప్రమాదం బలితీసుకుంది.ఆసుపత్రికని వెళ్లిన అమ్మానాన్న ఇక రారని,లేరని తెలిసి ఇద్దరు కూతుళ్లు కన్నీరు పెడుతుంటే చూసేవాళ్ల గుండె చెరువయింది. హచీపూర్ గ్రామస్తులు ఆ చిన్నారులకు అండగా నిలిచారు.లక్ష్మీ,బందెప్ప దంపతుల మృతదేహాలను తీసుకెళ్లేందుకు చేవెళ్ల హాస్పిటల్‌కు చేరుకున్నారు.అక్కడ ఇద్దరూ చిన్నారులు కన్నీరు పెడుతుంటే అక్కడున్నవారంతా కంటతడిపెట్టారు.
కాగా మరణించిన వారి కుటుంబసభ్యుల రోదనలతో చేవెళ్ల ప్రభుత్వ ఆస్పత్రి దృశ్యాలు హృదయవిదారకంగా మారాయి..బంధువుల రోదనలతో ఆస్పత్రి ప్రాంగణం మార్మోగుతోంది. తల్లిదండ్రులను కోల్పోయి కొందరు బిడ్డలను కోల్పోయి ఇంకొందరు ఎవరిని కదిపినా గుండెలు అవిసేలా రోదిస్తున్నారు.కాగా మృతదేహాలకు పోస్టుమార్టం కొనసాగుతోంది ఇప్పటికే పలు మృతదేహాలకు పోస్టుమార్టం పూర్తి చేసి కుటుంబసభ్యులకు అందజేసినట్లు పోలీసులు.

## ప్రతి గింజను కొందాం.. రైతులను ఆదుకుందాం..

**షాద్ నగర్ ఎమ్మెల్యే "వీర్లపల్లి శంకర్"**

**వరి,మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు ప్రారంభం**

**రైతు సంక్షేమమే ధ్యేయం - చైర్ పర్సన్ సులోచన కృష్ణారెడ్డి, ఆ వైస్ చైర్మన్ బాబర్ ఖాన్**

**ప్రైవేట్ వారికి అమ్మి మోసపోకండి: వ్యవసాయ అధికారి నిశాంత్ కుమార్**

**రైతులకు న్యాయం చేయాలి: పిఎసిఎస్ చైర్మన్ బక్కన్న యాదవ్**



**ప్రజా వినికిడి,(షాద్ నగర్):**
వర్షాకాల పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని నాణ్యత కొంచెం అటు ఇటుగా ఉన్నా ప్రతి గింజను కొనుగోలు చేసి రైతులకు న్యాయం చేసేలా ప్రభుత్వంతో మాట్లాడుతామని షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. ఫరూక్ నగర్ మండల పిఎసిఎస్ ద్వారా వరి, మొక్కజొన్న మార్క్ ఫెడ్ కొనుగోలు కేంద్రాలను సోమవారం ఆయన లాంచనంగా ప్రారంభించారు.షాద్ నగర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ సులోచన కృష్ణారెడ్డి, వైస్ చైర్మన్ మొహమ్మద్ అలీ ఖాన్ బాబర్ ఆధ్వర్యంలో మండల వ్యవసాయ శాఖ అధికారి నిశాంత్ కుమార్ తదితర అధికారులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.ఈ సందర్భంగా కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎమ్మెల్యే శంకర్ మాట్లాడుతూ.. ప్రతి గింజను కొనుగోలు చేసేలా పూర్తిస్థాయిలో చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. అధికారులు నిరంతరం రైతులకు వెన్నంటే ఉండి వారికి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రభుత్వం కూడా రైతుల పట్లగా సానుకూల దృక్పథంతో ఉందని, ప్రస్తుత పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని ఇబ్బందుల నివారణకు కృషి చేస్తామని వెల్లడించారు. అదేవిధంగా మార్కెట్ కమిటీ చైర్పర్సన్ సులోచన కృష్ణారెడ్డి, వైస్ చైర్మన్ మొహమ్మద్ అలీ ఖాన్ బాబర్ మాట్లాడుతూ, ఇది రైతు సంక్షేమ ప్రభుత్వమని రైతులకు నష్టం వాటిల్లకుండా పండించిన ప్రతి పంటకు గిట్టుబాటు ధర కల్పించేలా చర్యలు తీసుకుంటుందని అన్నారు. వ్యవసాయ అధికారి నిశాంత్ కుమార్ మాట్లాడుతూ,ప్రస్తుతం నియోజకవర్గంలో 37, మెట్రిక్ టన్నుల వరి ధాన్యం సాగు చేయబడుతుందని, అదేవిధంగా 14 వేల మెట్రిక్ టన్నుల మక్కను పండిస్తున్నారని వెల్లడించారు.రైతులు కొంచెం ఆరబెట్టి నాణ్యతతో తీసుకువస్తే మంచి ధరలు వస్తాయని,ప్రైవేట్ వారికి అమ్మి మోసపోవద్దని కోరారు. పిఎసిఎస్ చైర్మన్ బక్కన్న యాదవ్ మాట్లాడుతూ,ప్రస్తుతం వర్షాల కారణంగా చాలా మటుకు ధాన్యం పచ్చిగా మారడం, నలుపు రంగులోకి రావడం జరిగిందని అలాంటి రైతులకు ఆటంకం కలగకుండా చర్యలు తీసుకోవాలని కోరారు.మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మహమ్మద్ అలీ ఖాన్ బాబర్,మార్కెట్ కమిటీ డైరెక్టర్లు కరుణాకర్, భరత్ లహూటి,తిరుపతి రెడ్డి, క్యా సెట్ శ్రీనివాస్, పాండురంగారెడ్డి రైతాంగం తదితరులు పాల్గొన్నారు..

# నాణ్యమైన సేవలకు చిరునామా పటాన్చెరు పెద్దాసుపత్రి

**నిపుణులైన వైద్యులు.. అత్యాధునిక వసతులు.**

**సేవల్లో దేశంలోనే ఏడవ స్థానం.**

**ప్రతి వైద్యుడు సేవా దృక్పథంతో పనిచేయాలి..**

**సమస్యల పరిష్కారానికి సంపూర్ణ సహకారం..**

**పటాన్చెరు శాస నసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి..**



**ప్రజావినికిడి,(పటాన్చెరు):**
ఆసియాలోని అతిపెద్ద పారిశ్రామిక వాడగా పేరేందిన పటాన్చెరు పట్టణంలో గల టంగుటూరి అంజయ్య ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి నాణ్యమైన సేవలకు చిరునామాగా నిలుస్తోందని స్థానిక శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు.ఆసుపత్రిని ఆధునిక సౌకర్యాలతో ఆధునికరించడంతోపాటు,రోగులకు కార్పొరేట్ వైద్యం అందిస్తున్నామని తెలిపారు.సోమవారం ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆసుపత్రి లోని అన్ని విభాగాలను పరిశీలించారు. రోగులను అడిగి వారు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకున్నారు.

అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి అత్యధిక శాతం నిరుపేదలే వైద్యం కోసం వస్తున్నారని..సేవా దృక్పథంతో వైద్యం అందిస్తూ వారి మన్ననలు పొందాలని వైద్యులకు సూచించారు.ఆస్పత్రి వైద్యులు సిబ్బంది అందించిన సేవల మూలంగానే కేంద్ర ఆరోగ్య శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన సర్వేలో పటాన్చెరు ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి నాణ్యమైన సేవల విభాగంలో జాతీయస్థాయిలో ఏడవ స్థానం లభించిందని తెలిపారు.ఇదే దృక్పథంతో మరిన్ని అవార్డులను సాధించాలని కోరారు.

ప్రతి సంవత్సరం 1500 కు పైగా ప్రసూతి ఆపరేషన్లు నిర్వహించడంతోపాటు2 లక్షలకు పైగా రోగులకు ఔట్ పేషెంట్ విభాగంలో సేవలు అందించడం గర్వనీయమన్నారు. అన్ని విభాగాల్లో 24 గంటల పాటు వైద్య సేవలు అందించడంతోపాటు, వివిధ రకాల ల్యాబ్ టెస్టులు ఆసుపత్రిలో అందుబాటులో ఉన్నాయని తెలిపారు.

ఈ సందర్భంగా ఆసుపత్రిలో నెలకొన్న పలు సమస్యలను సూపరిండెంట్ చంద్రశేఖర్ ఎమ్మెల్యే జిఎంఆర్ దృష్టికి తీసుకెళ్లారు. మరమ్మత్తులకు గురైన ఆక్సిజన్ ప్లాంట్లను వెంటనే పునరుద్ధరించాలని అధికారులను ఆదేశించారు.ఆస్పత్రిలో పరిశుభ్రతకు ప్రథమ ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు.

ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన డయాలసిస్ యూనిట్ ద్వారా ప్రతి నెల 33 మంది రోగులు చికిత్స పొందుతున్నారని తెలిపారు.

రోగుల సంఖ్యకు అనుగుణంగా వైద్యులను నియమించాలని కోరుతూ అతి త్వరలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి విజ్ఞాపన చేయనున్నట్లు తెలిపారు.అతి త్వరలో మరో అంబులెన్స్ కొనుగోలుకు నిధులు కేటాయిస్తానని తెలిపారు.

పేద మధ్యతరగతి కుటుంబాలకు చెందిన ప్రజలు ఎక్కువగా ప్రభుత్వ ఆసుపత్రులకు వస్తారని,వారికి మెరుగైన వైద్య సేవలు అందించాలని,ఎట్టి పరిస్థితుల్లోనూ సేవల్లో లోపం ఉండకూడదని ఆదేశించారు. సౌకర్యాలు లేవంటూ రోగులను వేరే ఆసుపత్రులకు రిఫర్ చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

ఈ సమావేశంలో ఆస్పత్రి సూపరిండెంట్ చంద్రశేఖర్,
ఆర్ఎంవో ప్రవీణ, ఆస్పత్రి సలహా సంఘం సభ్యులు రాములు గౌడ్,కంకర సీనయ్య, మాజీ కార్పొరేటర్ అంజయ్య,ఆస్పత్రి వైద్యులు పాల్గొన్నారు.

## ఘోర బస్సు ప్రమాదం కంకరలో కూరుకుపోయిన ప్రయాణికులు

# పటాన్చెరువు లగ్డారం క్రషర్ నుండి వెళ్లిన టిప్పర్

**ప్రజావినకిడి,(రంగా రెడ్డి):**
ఈ మధ్య ఘోర రోడ్డు ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి.వేమూరి కావేరీ బస్ ప్రమాదం ఇంకా మరువక ముందే సోమవారం రోజు తెల్లవారు ఝామున రంగారెడ్డి జిల్లా,చేవెళ్ల మండలం లో,మీర్జగూడ సమీపం లో ఆర్ టి సి బస్ ను కంకర లోడ్ తో వస్తున్న లారీ ఢీకొట్టింది.ఇక వివరాల్లోకి వెళ్తే దీనికి ప్రధాన కారణమైన టిప్పర్ పటాన్చెరు మండల్ లగ్డారం గ్రామంలో క్రషర్ నుండి బయలుదేరినట్లు సమాచారం సంగారెడ్డి జిల్లా కంది మండల్ హనుమాన్ గడ్డ దాస్ తాండ కు చెందినటువంటి ట్రిప్పర్ లారీ లక్దారం గ్రామంలోని కంకర ను లోడ్ చేసుకొని వెళ్తున్న సమయంలో అధిక లోడుతో ఉన్నటువంటి ట్రిప్పర్ అదుపుతప్పి ఆర్టీసీ బస్సు పై పడటంతో అక్కడికక్కడే 20 మంది మృతి చెందారు.మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని అక్కడి అధికారులు తెలిపారు.ఈ




ప్రమాదంలో సహాయక చర్యల కోసం వెళ్లిన సీఐ శ్రీధర్ కు గాయాలయ్యాయి కంకరలో చిక్కుకున్న ప్రయాణికులను వెలికితీయడానికి జెసిబి తో పోలీసులు ప్రయత్నిస్తున్నారు మృతదేహాలను బయటకు తీసి సమయంలో ప్రమాదవశాత్తు సిఐ శ్రీధర్ కాలి మీద నుంచి జెసిబి వెళ్ళింది ఈ ఘటనలో తీవ్రంగా గాయపడిన సిఐని వెంటనే ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

బస్సు పై కంకర లోడు పడిపోవడంతో పలువురు ప్రయాణికులు దాని కింద కూరుకు పోయారు ఈ ప్రమాదంలో 20 మంది మృతిచెందగా పలువురు తీవ్రంగా గాయపడ్డారు మృతుల్లో ఆర్టీసీ బస్సు లారీ డ్రైవర్లతో పాటు పలువురు మహిళలు 10 నెలల చిన్నారి తల్లి ఉన్నారు పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని మూడు జెసిబిల సహాయంతో సహాయక చర్యలు చేపట్టారు కంకరలో కూరుకుపోయిన వారిని బయటకు తీస్తున్నారు చేవెళ్ల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు వారిలో ముగ్గురు పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉంది

బస్సులో 70 మంది ప్రయాణికులు ప్రయాణిస్తున్నారు తాండూరు నుండి హైదరాబాద్ వెళుతుండగా ఈ ప్రమాదం జరిగింది. ఘటన స్థలంలో సహాయక చర్యలు కొనసాగుతున్నాయి ఇప్పటివరకు 15 మంది ప్రయాణికులతో పాటు బస్సు కండక్టర్ రాదను పోలీసులు రక్షించారు.

## జాతీయ స్థాయి పోటీల్లో తెలంగాణ సత్తా చాటాలి..

**పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి**

**ఎస్జీఎఫ్ జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైన క్రీడాకారులకు ట్రాక్ సూట్ల పంపిణీ..**



**ప్రజావినికిడి,(పటాన్చెరు):**త్వరలో జరగనున్న స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ జాతీయ స్థాయి పోటీలలో తెలంగాణ రాష్ట్ర సత్తాను చాటాలని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. ఇటీవల పటాన్చెరులో జరిగిన ఎస్జీఎఫ్ రాష్ట్రస్థాయి అండర్ 14 బాలురు బాలికల కబడ్డీ,అండర్ 17 బాలుర వాలీబాల్ పోటీలలో విజేతలు ఆదరించి జాతీయస్థాయి పోటీలకు ఎంపికైన క్రీడాకారులకు, కోచ్ లకు సోమవారం క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే జిఎంఆర్ సొంత నిధులతో కొనుగోలు చేసిన ట్రాక్ సూట్లను ఆయన పంపిణీ చేశారు.జాతీయ స్థాయి క్రీడల్లో పాల్గొన్న క్రీడాకారులకు రవాణా భత్యం అందించారు.

అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, స్వతహాగా క్రీడాకారుడైన తాను క్రీడల అభివృద్ధికి ఎల్లప్పుడూ సంపూర్ణ సహకారం అందిస్తున్నారని తెలిపారు. పటాన్చెరు నియోజకవర్గాన్ని కేంద్రంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా పనిచేస్తున్నట్టు తెలిపారు.రాబోయే రోజుల్లో పటాన్చెరు పట్టణంలో వివిధ క్రీడల్లో జాతీయస్థాయి పోటీలు నిర్వహించబోతున్నట్లు తెలిపారు. విద్యతోపాటు క్రీడల పట్ల ఆసక్తి పెంపొందించేలా తల్లిదండ్రులు తమ విద్యార్థులను ప్రోత్సహించాలని విజ్ఞప్తి చేశారు. జాతీయస్థాయి పోటీల్లోనూ మెరుగైన ప్రదర్శన అందించి తెలంగాణ రాష్ట్ర కీర్తిని ఎగురవేయాలని కోరారు.

## బీరంగూడలో అయ్యప్ప స్వామి దేవాలయం

**భూమి పూజ లో పాల్గొన్న:ఎమ్మెల్యే జిఎంఆర్..**

**కోటి 35 లక్షల రూపాయల వ్యయంతో ఆలయ నిర్మాణం..**



**ప్రజావినికిడి,(అమీన్పూర్):**
అమీన్పూర్ మున్సిపల్ పరిధిలోని బీరంగూడ శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవాలయం గుట్ట పైన ఒక కోటి 35 లక్షల రూపాయల అంచనా వ్యయంతో అయ్యప్ప స్వామి దేవాలయం నిర్మించబోతున్నట్లు పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు.సోమవారం ఉదయం స్థానిక ప్రజా ప్రతినిధులు,సీనియర్ నాయకులు,అయ్యప్ప భక్తుల సమక్షంలో వేద పండితుల వేద మంత్రోచ్చరణల మధ్య ఎమ్మెల్యే జిఎంఆర్ భూమి పూజ నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే జిఎంఆర్ మాట్లాడుతూ, ప్రజలలో భక్తి భావం పెంపొందించడంలో నూతన దేవాలయాల నిర్మాణాలు ఎంతగానో ఉపకరిస్తాయని తెలిపారు.అయ్యప్ప స్వామి దేవాలయం నిర్మాణానికి సంపూర్ణ సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. నియోజకవర్గంగా సొంత నిధులతో 200 కు పైగా దేవాలయాలు నిర్మించడం జరిగిందని తెలిపారు.అయ్యప్ప స్వామి దేవాలయం నిర్మాణానికి భక్తులందరూ విరివిగా విరాళాలు అందించాలని విజ్ఞప్తి చేశారు.

## ఒకే కుటుంబంలో

# ముగ్గురు అక్కాచెల్లెళ్లు మృతి



హైదరాబాద్**ప్రజావినికిడి,**
బస్సు ప్రమాదం ఎన్నో కుటుంబాల్లో తీ వ్ర విషాదాన్ని నింపింది. ఉదయాన్నే ఉద్యోగాలు, చదువులు, ఇతర పనుల నిమిత్తం బస్సు ఎ క్కిన వారికి అదే చివరి ప్రయాణమైంది. ప్రమాద ఘటన ఓ కు టుంబంలో పెను విషాదాన్ని నిం పింది. ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు అక్కాచెల్లెళ్లు సాయిప్రి య, తనుషా, నందిని ఈ దుర్ఘటనలో మృతి చెందారు. సోమవా రం ఉదయం తమ ముగ్గురు కు మార్తెలను తండ్రి స్వయంగా బస్‌స్టాప్‌లో దింపి వెళ్లాడు. తం డ్రికి చిరునవ్వుతో బాయ్ చెప్పిన ఆ ముగ్గురు సోదరీమణులకు అదే ఆఖరి ప్రయాణం అని తెలీదు. ఎంతో సంతోషంగా బస్సు ఎక్కి ప్ర యాణం సాగించారు. కానీ అంతలోనే బస్సు ఘోర ప్రమాదానికి గురైంది. ఈ ప్రమాదంలో ముగ్గురు అక్కాచెల్లెళ్లు సంఘటనా స్థలంలోనే మృతి చెందారు. ఈ ముగ్గురు హైదరాబాద్‌లోని వివిధ కాలేజీల్లో బిటెక్ మూడు, బిటెక్ రెండవ, మొదటి సంవత్సరం చదువుతున్నారు. వీరి తండ్రి డ్రైవర్. గత నెలలోనే పెద్ద కుమార్తె వివాహం జరిపించాడు. ఎంతో సంతోషంగా ఉన్న సమయంలో మిగిలిన ముగ్గురు బిడ్డలు ఇలా రోడ్డు ప్రమాదంలో మృతి చెందడంతో తండ్రి కన్నీరు మున్నీరుగా విలపించాడు. 'మా పిల్లల్ని మాకు తిరిగి ఇప్పించండి' అంటూ ఆ తల్లిదండ్రులు రోదిస్తున్న తీరు అక్కడి వారి హృదయం ద్రవింపజేసింది.

# కెటిఆర్‌వి పగటి కలలు



హైదరాబాద్: **ప్రజావినికిడి,**
రాష్ట్ర రాజకీయాల్లో బిజెపి కేంద్ర బిందువుగా మా రిందని కేంద్ర బొగ్గు గ నుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి తెలిపారు. సోమవా రం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి ఎన్‌వి సుభాష్, పార్టీ సీనియర్ నాయకుడు ప్రకా ష్‌రె డ్డితో కలిసి ఆయన మీడియాతో ఇష్టాగోష్టిగా మాట్లాడారు. ముస్లిం ఓట్లను ఆకర్షించేందుకు అజ హరుద్దీన్‌ను కేబినెట్‌లోకి తీసుకున్నారని కిషన్ రెడ్డి అన్నారు. టిడిపి, జనసేన పార్టీలూ ఎన్డీయే భాగస్వామ్యపక్షాలు కాబట్టి జూబ్లీహిల్స్‌లో తమ పార్టీ అభ్యర్థికి మద్దతునిస్తున్నాయని తెలిపారు. ఎపి డి ప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌ను ప్రచారం చేయాల్సిందిగా కోరలేదన్నారు. సినీ నటుడు మెగాస్టార్ చిరంజీవి గురించి ప్రశ్నించగా, 'చిరు' ప్రధాని నరేంద్ర మోడికి అభిమాని అని ఆయన తెలిపారు. %ూాఎజవతీఱంవఎవత్% మరిన్ని కనుగొనండి సంపాదకీయ వ్యాసాలు ఎన్నికలకు ఇంకా మూడేళ్ళ గడువు ఉన్నా, ఐదు వందల రోజుల్లో ఎన్నికలు వస్తాయని బిఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ కలలు కంటున్నార ని ఆయన విమర్శించా రు. మునుగోడు ఉప ఎన్నికల్లో ప్రచారం చే సిన కెసిఆర్, ఇప్పుడు జూబ్లీకి ఎందుకు రా వడం లేదని ప్రశ్నించా రు. బిఆర్‌ఎస్-, కాంగ్రెస్ బంధం ఉందనడానికి తాజా ఉదాహరణగా కెటిఆ ర్ రాహుల్ గాంధీని ఉద్దేశించి ట్విట్టర్‌లో పేర్కొనడమేనని అన్నారు. జూబ్లీ ఎన్నిక కాంగ్రెస్‌కు రెఫరెండం కాదన్నారు. దానం నాగేందర్‌పై వేటు పడితే ఖైరతాబాద్ నియోజకవర్గానికి ఉప ఎన్నిక వస్తుందని, అప్పుడు అది కూడా తమ ఖాతాలో పడుతుందని ఆయన ధీమాగా చెప్పారు. కెకే సర్వే గురించి ప్రశ్నించగా, కెకే ఎవరో తనకు తెలియదన్నారు. పైగా ఆ సర్వే ఎక్కడి నుంచి చేశారు?, బాత్రూం నుంచి చేశారా?, బెడ్ రూం నుంచి చేశారా?, డ్రాయింగ్ రూం నుంచి చేశారా? అని ఆయన ఎదురు ప్రశ్నించారు.

# కార్తీక సోమవారంతో పంచారామాల్లో భక్తుల రద్దీ



విజయవాడ,**నవంబర్ 3 ప్రజావినికిడి,**
కార్తిక సోమవారం సందర్భంగా తెలుగు రాష్టాల్లోని పలు శివాలయాలు భక్తులతో కిటకిటలాడాయి. వేకువజామునుంచే ఆలయాలకు భక్తులు బారులు తీరారు. పంచారామాలకు భారీగా భక్తులు తరలివచ్చారు. విజయవాడ దుర్గా ఘాట్ వద్ద భక్తులు పుణ్యస్నానాలు ఆచరిస్తున్నారు. భక్తిశ్రద్ధలతో ప్రమిదలు వెలిగించి, అభిషేకాలు నిర్వహించారు. దీంతో అంతటా ఆధ్యాత్మిక శోభ నెలకొంది. ఖమ్మం జిల్లా కూసుమంచిలో ఆలయాలకు పోటెత్తారు. తూర్పుగోదావరి జిల్లా సామర్లకోటలో.. పంచారామాల్లో భక్తులు భారీగా తరలివచ్చారు. అలంపూర్ ఆలయాల్లో..జోగులాంబ ఆలయంలో భక్తులు శివుడి అభిషేకంలో పాల్గొన్నారు. కరీంనగర్ జిల్లా మెట్‌పల్లి, కామారెడ్డి జిల్లా బీర్కూర్, ఎన్టీఆర్ జిల్లా నందిగామలో.ఏలూరు జిల్లా పోలవరం మండలం పట్టిసీమ వద్ద అఖండ గోదావరి మధ్యలో ఉన్న భద్రకాళి సమేత వీరేశ్వర స్వామి ఆలయంలో.. బాపట్ల జిల్లా చినగంజాంలో..పల్నాడు జిల్లాలో అమరేశ్వర ఆలయానికి భారీగా తరలి వచ్చిన పంచారామాల భక్తులు అభిషేకాలు నిర్వహించారు. యాగంటి ఉమామహేశ్వర స్వామి ఆలయంలో మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి దంపతులు పూజలు చేసారు. శ్రీశైలం, మహానంది వంటి పుణ్యక్షేత్రాల్లోనూ భక్తుల తాకిడి పెరిగింది.

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం తెలుగు దినపత్రిక



# కాశీబుగ్గ ఘటనలో బాధ్యులు ఎవరు

**ప్రభుత్వం ఎందుకు ఉదాసీనంగా ఉంది**

**ముందే పోలీసులు ఎందుకు రాలేదు**

**ప్రజల్లో ఇప్పుడు ఇదే చర్చ**



శ్రీకాకుళం,**నవంబర్ 3 ప్రజావినికిడి,**

శ్రీకాకుళం జిల్లా కాశీబుగ్గ వేంకటేశ్వరాలయం ఘటనలో నేరం నిర్వాహకు లపై తోసేసి చేతులు దులుపుకున్న యంత్రాంగం తీరు సరికాదు. సాధారణంగా జన సమూహాలు పోగయ్యేచోట ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ద పెడుతుంది. పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేస్తారు. ప్రభుత్వ చర్యలకి ఎన్నోసార్లు ఎంతోమంది ఇబ్బందులు పడిన సందర్భాలు కూడా ఉన్నాయి. ఇక ఆలయాల్లో జరిగే విశేష క్రతువులప్పుడు పాలకుల ఆదేశాలతో అధికారులు తమ సిబ్బందిని సమాయత్తం చేయడం కనిపిస్తుంది. కనీ ఇక్కడ అలాంటిదేమీ జరగలేదు. అది ప్రైవేటు వ్యక్తులు నిర్వహించే ఆలయం. కార్యక్రమం గురించి మాకు ముందస్తు సమాచారం ఇవ్వలేదు. కాబట్టే ఈ ప్రమాదం జరిగిందని చేతులు దులుపుకోవడం ప్రజా సంరక్షణ పట్ల పాలకుల చిత్తశుద్ధికి అద్దం పడుతోంది. తిరుపతి ఘటన మరువక ముందే తాజాగా శ్రీకాకుళం లోని కాశీబుగ్గ వెంకటేశ్వర ఆలయంలో దారుణం జరిగింది. మృతులంతా మహిళలు, పిల్లలు, వృద్ధులు. నిర్వాహకుల అలసత్వం, ప్రభుత్వ వైఫల్యం ఈ ఘటనలో కొట్టొచ్చినట్లు కనిపిస్తోంది. 2 ఎకరాల సొంత భూమిలో హరిముకుంద్ పండా ఈ ఆలయాన్ని ప్రారంభించారు. 5 ఎకరాల విస్తీర్ణంలో రూ. 20 కోట్ల వ్యయంతో ఆలయాన్ని నిర్మించారు. ఈ ఏడాది మే నుండే ఇక్కడ దర్శనాలు మొదలయ్యాయి. ఇంత తక్కువ సమయంలోనే ఆలయానికి ఇంత జనం పోటెత్తడానికి కారణమేంటి? 2 నుండి 3 వేల లోపు భక్తులకి మాత్రమే అవకాశమున్న ఆలయానికి 15 వేలకి మించి జనాలు ఎలా వచ్చారన్నది ముఖ్యం. శనివారం కార్తీక ఏకదాశి పర్వదినాన వేంకటేశ్వరున్ని దర్శించుకుంటే మీకు?' అంటూ సోషల్‌మీడియాలో విపరీత ప్రచారం చేశారు. ఆలయ నిర్మాణం గురించి గతంలో అనేకసార్లు విశేషంగా ప్రస్తావించారు. దీంతో స్వల్ప కాలంలోనే ఈ ఆలయం చిన్న తిరుపతిగా ప్రసిద్ధిలోకి వచ్చింది. ఇప్పుడు 'పవిత్ర దినం' అన్న ముద్ర అదనంగా తోడైంది. ఫలితంగా చుట్టుపక్కల గ్రామాల నుండి మహిళలు, పిల్లలు, వృద్ధులు తండోపతండాలుగా తరలివచ్చారు. ఇంత విస్తృతంగా ప్రచారం చేసిన ఆలయ నిర్వాహకులు అందుకు తగిన స్థాయిలో పటిష్ట భద్రత ఏర్పాటు చేయలేదు. కనీసం ప్రైవేటు వాలంటీర్లతో రక్షణ చర్యలు కూడా చేపట్టలేదు. చివరకు పోలీసులకు కూడా సమాచారం ఇవ్వలేదు. దీంతో తొక్కిసలాట జరిగి 9మంది మృత్యువాత పడ్డారు. ఈ ప్రమాదం దానంతట అదే వచ్చిపడింది కాదు. నిర్వాహకులు, యంత్రాంగ లోపం ప్రధానంగా కనిపిస్తున్నాయి. వేకువజాము నుండే భక్తుల తాకిడి ఎక్కువైంది. అప్పటివరకు సందడిసందడిగా ఉన్న ఆలయ ప్రాంగణంలో ఒక్కసారిగా సంభవించిన అనుకోని ప్రమాదంతో భీకర ఆర్తనాదాలు చుట్టుముట్టాయి. ఏడుపులు, పెడబొబ్బలతో జనాలు పరుగులు పెట్టారు. అయినవారి ఆచూకి కానరాక, ఊపిరాడని ఆ గుంపులోనే తమవాళ్లని వెతుక్కున్నారు చాలామంది. ఏం జరిగిందో అర్థంకాని అయోమయంలో అరుస్తూ, ఏడుస్తూ బయటికి పరుగెత్తారు అనేకమంది. పూలసజ్జలు, ఆరతిపళ్లేలు, పూజాద్రవ్యాలు ఎక్కడపడితే అక్కడ చిందరవందరంగా పడిఉన్నాయి. రెప్పపాటు కాలంలో అంతా అయిపోయింది. అభంశుభం తెలియని అమాయకులు, పిల్లల ప్రాణాలు గాల్లో కలిసిపోయాయి. దీనికి ఎవరు సమాధానం చెబుతారన్నది కావాలి.

# గెలుపోటములతో జూబ్లీహిల్స్‌లో ఒరిగేదేమిటి




**నవంబర్ 3 ప్రజావినికిడి,**

జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ఇప్పుడు దూడు పార్టీలకు సవాల్‌గా మారింది. ఈ రాష్ట్రంలో రెండు పార్టీల పాలన ముచ్చటను ప్రజలు చూశారు. ఇక బిజెపి పాలన ఎలా ఉంటుందో పెద్దగా చెప్పనక్కరలేదు. అయినా జూబ్లీహిల్స్ ఎన్నికల్లో ఎవరు గెలిచినా పెద్దగా పొడిచేదేమీ లేదు. కాకపోతే రాజకీయ పార్టీలు ఈ ఎన్నికను సవాల్‌గా తీసుకుంటున్నాయి. దీంతో ఇక్కడ పోటీ ప్రతిష్టాతకంగా మారింది. గెలవాలని కాంగ్రెస్, మళ్లీ గెలవాలని బిఆర్ఎస్, గెలిస్తే సత్తా చాటొచ్చని బిజెపిలు తహతహలాడుతున్నాయి. ఈ ఉప ఎన్నిక ఫలితం తో ప్రజల జీవితాల్లో పెద్దగా మార్పు ఉండదు. అలాగే రాజకీయంగా కూడా పెద్దగా వచ్చే మార్పుల ఏవీ ఉండకపోవచ్చు. ఈ ఉపఎన్నికలో ఇచ్చే తీర్పు మీద యావత్ తెలంగాణ రకరకాలుగా విశ్లేషణలు చేయడానికి ఉపయోగపడుతుంది. ఫలితం తరవాత ఎవరి విశ్లేషణలు వారికి ఉంటాయి. ముఖ్యంగా బిఆర్ఎస్ పదేండ్ల పాలనకు, రేవంత్‌రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న రెండేండ్ల కాంగ్రెస్ పాలనకు మధ్య తేడాను విశ్లేషించే అవకాశం వస్తుంది. అలాగే జూబ్లీహిల్స్ ఓటర్లు విజ్ఞత ప్రదర్శించినా ఈ ముగ్గురిలో ఎవరో ఒకరికి ఓటేయక తప్పదు. తెలంగాణ సమాజం కూడా ఈ ఉప ఎన్ని ఫలితంలో ఏదో జుగుతుందని ఆశించడం లేదు. ఇది కేవలం రాజకీయ పార్టీలు తమ బలాబలాలను విశ్లేషించుకోవడానికి, పరస్పరం దుమ్మెత్తి పోసుకోవడానికి పనికివస్తుంది. ఈ ఉప ఎన్నిక కేవలం జూబ్లీహిల్స్ నియోజకవర్గానికి మాత్రమే పరిమితమైన ఎన్నికగా గుర్తించాలి.. మొత్తం తెలంగాణ రాజకీయాలను మలుపుతిప్పే ఎన్నిక అస్సలు కాదు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత కాంగ్రెస్ ప్రభుత్వ రెండేండ్ల పాలన మీద జూబ్లీహిల్స్ ప్రజల తీర్పు ఉండబోతుందన్న వాదనల్లో నిజం కడా లేదు. ఎందుకంటే అక్కడున్న మూడు పార్టీల్లో ఒకరిని గెలపించక తప్పదు. ప్రభుత్వ విధానాన్ని తెలియజెప్పే ఎన్నికగా అస్సలు చూడడానికి లేదు. పేద, ధనిక, మధ్య తరగతి ప్రజలు ప్రభుత్వం మీద ఆగ్రహం ఉంటేగింటే రోడ్ల మీదికి వచ్చి నిరసన తెలియజేయడం చూస్తున్నాం. అలా నిరసనలు తెలియ చేస్తున్న వారికి ఈ ఎన్నికల్లో ఓటేసే వారికి మధ్య సారూప్యం ఉండదు. ఉపఎన్నికలు లేదా ఇతర ఎన్నికల్లో తమ ఓటు ద్వారా ఒక బలమైన సందేశం ఇచ్చే అవకాశం అన్నది గతం. ఇప్పుడు ప్రజలు కూడా మారారు. ఎవరు డబ్బులు ఇస్తే వారికి ఓటేస్తున్నారు. పదేండ్ల బీఆర్ఎస్ పాలనకు, రెండేండ్ల కాంగ్రెస్ పాలనకు మధ్య ఉన్న తేడా ఏమిటనే దానిమీద ఈ ఉప ఎన్నిక ఫలితాన్ని చూపి నిర్ణయించలేదం. తెలంగాణ రాజకీయాలపై ఇప్పటికే ప్రజల్లో ఆసక్తికరమైన చర్చ కొనసాగుతున్నది. కాంగ్రెస్ అయినా, బిజెపి అయినా ప్రజల్ల గణనీయమైన మార్పులు తెచ్చే అవకాశాలు కనిపించడం లేదు. తెలంగాణ తొలి సీఎం కేసీఆర్ పాలనలో రాష్ట్రం అప్పుల్లో కూరుకుపోయింది. దుబరా ఖర్చులతో రాష్ట్రాన్ని దివాలా తీయించారు. అనేక పథకాలతో డబ్బుల పందేరం చేశారు. సంక్షేమం, వ్యవసాయం, విద్యుత్తు సహా అన్ని రంగాల్లో పంపకాల మీద కేసీఆర్ ప్రత్యేక దృష్టిసారించారు. తన పాలన కాలంలో తెలంగాణను పూర్తిగా దోపిడీ చేసయడంపైనే ఫోకస్ చేశారు. ఆరోగ్యశ్రీ, ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకాలను గుదిబండగా మార్చారు. డబ్బుల సకాలంలో చెల్లించకపోవడంతో ఇప్పుడు వారు ఆందోళనకు దిగారు. కాళేశ్వరం, పాలమూరు, సీతారామ వంటి అనేక సాగునీటి ప్రాజెక్టులను నిర్మించి కంట్రాక్టర్లకు దోఇపెట్టారు. తద్వారా సొంత లాభం చూసుకున్నారు. కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్, గురుకుల విద్యాలయాలు, కేసీఆర్ కిట్, బతుకమ్మ చీరలు, గొర్రెలు, చేప పిల్లల పంపిణీ వంటి పథకాలు దుబరాఆ పథకాలుగా, దోపిడీ పథకాలుగా నిలిచాయి. ఇక ఇవన్నీ గమనించే ప్రజలు బిఆర్ఎస్‌ను దూరం పెట్టారు. కాంగ్రెస్ వచ్చి కూడా పెద్దగా ఒరగబెట్టిందేమీ లేదు. ఆరు గ్యారెంటీల పేరుతో అలవికాని హామీలివ్వడంతో గత ఎన్నికల్లో కాంగ్రెస్ గెలిచింది. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తీసుకుంటున్న నిర్ణయాలు కూడా పెద్దగా ప్రజల జీవితాలను మార్చలేకపోతున్నాయి. అప్పనంగా దోచిపెట్టే నదదు బదిలీ పథకాలతో ఓట్ల వేటలో పడ్డారు. కేసీఆర్ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టు విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం విచారణ పేరుతో కాలయాపన చేస్తోంది. కాంగ్రెస్, బిఆర్ఎస్ ఇద్దిర పాలనలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, పేద విద్యార్థుల కోసం ఏర్పాటు చేసిన గురుకుల విద్యాలయాల నిర్వహణలో ఘోర వైఫల్యాలను చూస్తున్నాం. కాంగ్రెస్ హయాంలో ఆర్థిక శాఖలో బిల్లుల మంజూరు విషయంలో పర్సంటేజీల గురించి కథలు కథలుగా చెప్పుకునే పరిస్థితి వచ్చింది. ఇక కాంగ్రెస్ అభ్యర్థి నేపథ్యం గురించి పలు విమర్శలు ప్రచారంలో ఉన్నయి. బీజేపీ అభ్యర్థి పోటీలో ఉన్నా వారు గెలిచి చేసేదేమీ లేదు. ప్రధానంగా ఈ రెండేండ్ల కాంగ్రెస్ పాలన చూసిన తర్వాత, అద్భుతంగా నడుస్తున్న కేసీఆర్ పాలనను దూరం చేసుకున్నామనే భావన తెలంగాణ ప్రజల్లో కలుగుతున్నదని, అందువల్ల తమకే మళ్లీ ఓటాయని బిఆర్ఎస్ నేతలు ప్రచారం చేసుకుంటున్నారు. అయితే జూబ్లీహిల్స్ ఓటర్లు ఇంకా చైతన్యాన్ని ప్రదర్శించి ఓటేయాల్సి ఉంది. ఎవరికి వేసినా ముగ్గురు మాత్రమే కనిపిస్తున్నారు. ఈ మూడు పార్టీలు చెల్లని పార్టీలని తేలిపోయింది. అందువల్ల ఇక్కడ ఎవరు గెలిచినా, ఆయా పార్టీలకు తప్ప ప్రజలకు లాభం లేదు.

# బార్క్ నకిలీ శాస్త్రవేత్తపై లోతైన విచారణ

**కీలక అంశాలు రాబట్టిన అధికారులు**

**సమాచారాన్ని చేరవేసి బాగా సంపాదించిన దుండగుడు**




న్యూఢిల్లీ,**ననవంబర్ 3ప్రజావినికిడి,)**ప్రస్తుతం దేశవ్యాప్తంగా కలకలం రేకెత్తిస్తున్న బార్క్ నకిలీ శాస్త్రవేత్త కేసులో మరిన్ని కీలక విషయాలు వెలుగులోకి వచ్చాయి. బార్క్ శాస్త్రవేత్తనని చెప్పుకుంటున్న నిందితుడు అక్తర్ కుతుబుద్దీన్ హుస్సైన్‌ను ఇటీవల ముంబై పోలీసులు అరెస్టు చేసిన విషయం తెలిసిందే. నిందితుడిది ఝార్ఖండ్‌లోని జంషెడ్‌పూర్ అని పోలీసులు గుర్తించారు. అతడి సోదరుడు అదిల్‌ను ఢిల్లీలో అదుపులోకి తీసుకున్నారు. హుస్సైన్ సోదరులకు 1995 నుంచే అనుమానాస్పద రీతిలో వివిధ మార్గాల్లో నిధులు అందాయని ముంబై క్రైం బ్రాంచ్ పోలీసులు గుర్తించినట్టు తెలుస్తోంది. మొదట్లో లక్షల్లో చెల్లింపులు జరిగాయని, ఆ తరువాత ఇవి కోట్లకు చేరుకున్నాయని కూడా గుర్తించారు. భారత న్యూక్లియర్ వ్యవస్థలకు సంబంధించి సీక్రెట్ సమాచారం చేర వేసినందుకు నిందితులు ఈ డబ్బులు పుచ్చుకున్నట్టు అనుమానిస్తున్నారు. అక్తర్‌కు చెందిన ఓ ప్రైవేటు బ్యాంకు అకౌంట్‌లో అనేక అనుమానాస్పద లావాదేవీలు బయటపడ్డాయి. తానో సైంటిస్టు అని చెప్పుకున్నందుకు అతడిని 2004 దుబాయ్‌ను బహిష్కరించినట్టు కూడా వెలుగులోకి వచ్చింది. ఝార్ఖండ్‌లో తనకు తెలిసిన వారి ద్వారా ఆ సోదరులు పలు ఫేక్ ఐడీలను కూడా సమకూర్చుకున్నట్టు తెలిసింది. తమ పేరిట ఉన్న పలు బ్యాంకు అకౌంట్లను కూడా వారు క్లోజ్ చేసినట్టు దర్యాప్తులో తేలింది. ఇద్దరికీ ఐఎస్ఐతో లింకు ఉండొచ్చని కూడా పోలీసులు అనుమానిస్తున్నారు. నిందితులిద్దరూ పాకిస్థాన్‌కు వెళ్లివచ్చినట్టు కూడా అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. తన ఐడీలు మార్చుకుంటూ అక్తర్ సీక్రెట్ జీవితాన్ని గడుపుతున్నట్టు పోలీసులు గుర్తించారు. వీటి సాయంతోనే విదేశీ పర్యటనలు చేశాడని అనుమానిస్తున్నారు. అరెస్టు సమయంలో అతడి నుంచి స్వాధీనం చేసుకున్న డాక్యుమెంట్స్‌తో పాటు పాత బ్యాంకు అకౌంట్‌ల వివరాలను పోలీసులు సేకరిస్తున్నారు. నిందితులకు ఏయే మార్గాల్లో నిధులు వస్తున్నాయో తెలుసుకునేందుకు విస్తృత స్థాయిలో దర్యాప్తు చేస్తున్నారు.

# అమెరికా అణ్వాస్త్ర ప్రయోగాలు

**సమర్థించుకున్న అధ్యక్షుడు ట్రంప్**

**పాక్ కూడా పరీక్షలు చేసిందంటూ వ్యాఖ్యలు**



వాషింగ్టన్,**నవంబర్ 3 ప్రజావినికిడి,**

మూడు దశాబ్దాల విరామం తర్వాత అణ్వాయుధ పరీక్షలను తిరిగి ప్రారంభించి ప్రపంచానికి అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కొత్త సవాల్ విసిరారు. ఈ నిర్ణయాన్ని సమర్థించుకున్న అగ్ర రాజ్యాధినేత తాజాగా సంచలన వ్యాఖ్యలు చేశారు. ప్రపంచంలో చాలా దేశాలు చురుగ్గా అణ్వాయుధాలను పరీక్షిస్తున్నాయన్నారు. ఈ జాబితాలో పాకిస్థాన్ కూడా ఉందని పేర్కొన్నారు. సీబీఎస్ న్యూస్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ట్రంప్ (ఆనీనిజీటె ÷ుసబీపూ) ఈ వ్యాఖ్యలు చేశారు. రష్యా, చైనా, ఉత్తరకొరియా, పాకిస్థాన్ వంటి దేశాలు అణు పరీక్షలను నిర్వహిస్తున్నాయి. కానీ, వీటి గురించి ఆయా దేశాలు మాట్లాడట్లేదు. మేం అలా కాదు. ఏదైనా బహిరంగంగానే చేస్తాం. దాని గురించి మాట్లాడతాం. ఇన్నాళ్లూ ఎన్ని దేశాలు అణు పరీక్షలు చేపట్టినా మేం వాటి జోలికి వెళ్లలేదు. ఇకపై అలా మిగిలి పోవాలనుకోవట్లేదు. ఇతర దేశాల మాదిరిగానే మేమూ ఈ పరీక్షలు నిర్వహిస్తాం అని ట్రంప్ వెల్లడించారు.

రష్యా, చైనా వద్ద చాలా అణ్వాయుధాలు ఉండి ఉంటాయి. మా దగ్గర అంతకంటే ఎక్కువే ఉన్నాయి. మావద్ద ఉన్న అణ్వాయుధాలతో ఈ ప్రపంచం మొత్తాన్ని 150 సార్లు పేల్చేయొచ్చు. కానీ, అణ్వస్త్రాల నిరాయుధీకరణ గురించి రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్, చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్‌తో చర్చించా అని ట్రంప్ తెలిపారు. అమెరికా అణ్వాయుధ పరీక్షలకు ఇప్పటికే ఏర్పాట్లు ప్రారంభమైనట్లు ఆయన పేర్కొన్నారు. అయితే, ఎప్పుడు, ఎక్కడ ఈ పరీక్షలు నిర్వహించనున్నారన్న విషయాన్ని మాత్రం ట్రంప్ వెల్లడించలేదు. దక్షిణ కొరియాలోని బుసాన్‌లో ఇటీవల చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్‌తో భేటీకి ముందు 'ట్రూత్ సోషల్'లో దీనిపై పోస్ట్ చేసిన సంగతి తెలిసిందే. అణ్వాయుధాలకు ఉన్న విధ్వంసకర శక్తి కారణంగా ఆ పరీక్షలు చేయకూడదని గతంలో అధికారంలో ఉన్నప్పుడు నిర్ణయించుకున్నా. కానీ ఇప్పుడు పరిస్థితులు మారాయి. రష్యా, చైనా సహా ఇతర దేశాలు వేగంగా తమ అణు సామర్థ్యాలను పెంచుకుంటున్నాయి. అణ్వాయుధాల విషయంలో అమెరికా, రష్యా, చైనా ఐదేళ్లలోపు సమాన స్థాయికి చేరుకునే అవకాశముంది. అందుకే మన దేశం మళ్లీ అణ్వాయుధ పరీక్షలు ప్రారంభించాల్సిన సమయం వచ్చింది. డిపార్ట్‌మెంట్ ఆఫ్ వార్‌కు దీనికి సంబంధించిన ఆదేశాలు జారీ చేశానని ట్రంప్ తెలిపారు.

# చైనాపై ట్రంప్ మళ్లీ పాతపాటే

**తైవాన్‌పై దాడి చేస్తే పరిణామాలు తీవ్రం**

**హెచ్చరికలు చేసిన అమెరికా అధ్యక్షుడు**




వాషింగ్టన్,**నవంబర్ 3ప్రజావినికిడి,:** ఇటీవలే దక్షిణ కొరియా వేదికగా చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్‌తో ట్రంప్ భేటీ అయ్యారు. ఆరేళ్ల తర్వాత ఇద్దరూ కలిశారు. ఈ సందర్భంగా జిన్‌పింగ్‌ను ట్రంప్ ప్రశంసలతో ముంచెత్తారు. గొప్ప నాయకుడు అంటూ కొనియాడారు. సమావేశం తర్వాత 10 శాతం సుంకాన్ని తగ్గిస్తున్నట్లు కూడా ట్రంప్ ప్రకటించారు. కానీ ఇంతలోనే ఏమైందో.. ఏమో తెలియదు గానీ.. తాజాగా చైనాకు ట్రంప్ వార్నింగ్ ఇచ్చారు. రెండు దేశాల మధ్య ఉద్రిక్తతలు తగ్గుతున్నాయనుకుంటున్న సమయంలో హెచ్చరికలు జారీ చేశారు. తైవాన్‌పై దాడిచేస్తే ఎలాంటి పరిణామాలు ఉంటాయో చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్‌తో పాటు ఆ దేశ ప్రజలకు బాగా తెలుసని వ్యాఖ్యానించారు. ఆదివారం సీబీఎస్ న్యూస్‌తో '60 మినిట్స్' ఇంటర్వ్యూలో ట్రంప్ మాట్లాడారు. ఈ సందర్భంగా తైవాన్‌పై చైనా దాడి చేస్తే అమెరికా సైన్యం పాల్గొంటుందా..? అని ప్రశ్న ఎదురైంది. 'ఇక్కడ నేను ఎలాంటి రహస్యాలు చెప్పలేను. అలాంటిది ఏదైనా జరిగితే మీకే ఆ విషయాలు తెలుస్తాయి. అమెరికా అధ్యక్షుడిగా ట్రంప్ ఉన్నంతకాలం మేం ఏమీ చేయబోమని వారు చెప్పారు. ఎందుకంటే వారికి పరిణామాలు ఎలా ఉంటాయో తెలుసు. అని ట్రంప్ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. గత వారం దక్షిణ కొరియా వేదికగా ట్రంప్, జిన్‌పింగ్ సమావేశం అయ్యారు. రెండు గంటల పాటు పలు కీలక అంశాలపై చర్చలు జరిపారు. చైనాపై టారిఫ్‌లను 10 శాతం మేర తగ్గిస్తున్నట్లు ప్రకటించారు. అరుదైన ఖనిజాలకు సంబంధించిన సమస్య కూడా పరిష్కారమైందని చెప్పారు. చైనా నుంచి అమెరికాకు అరుదైన ఖనిజాల ఎగుమతులకు ఎలాంటి ఇబ్బంది ఉండబోదన్నారు. కానీ ఇంతలోనే ట్రంప్ స్వరం మారింది. కొద్దిరోజులకే ఏం జరిగిందో.. ఏంటో తెలియని పరిస్థితి.

# ముగ్గురు భామలతో నాగ్ రొమాన్స్



టాలీవుడ్ మన్మథుడు అక్కినేని నాగార్జున సోలో హీరోగా సినిమా వచ్చి చాలా కాలమవుతుంది. ఆయన్నుంచి ఆఖరిగా వచ్చిన సినిమా నా సామిరంగ. 99వ సినిమాగా వచ్చిన నా సామిరంగ మంచి హిట్ అవడంతో అక్కినేని ఫ్యాన్స్ కు నాగ్ 100వ సినిమాపై భారీ అంచనాలేర్పడ్డాయి. ల్యాండ్ మార్క్ మూవీని చాలా భారీగా ప్లాన్ చేయాలని నాగ్ కూడా చాలానే ప్రయత్నాలు చేశారు. కుబేర, కూలితో మంచి సక్సెస్‌లు.. అందులో భాగంగానే ఎంతో మంది డైరెక్టర్లు చెప్పిన కథలను విన్నారు. కానీ నాగ్ ను మెప్పించే కథలు రాకపోవడంతో ఆయన వేరే దారిలోకి వెళ్లి ఇతర హీరోలు నటించే సినిమాల్లో కీలక పాత్రల్లో కనిపించారు. అలా చేసిన సినిమాలే కుబేర, కూలీ. ఈ రెండు సినిమాలతో నటుడిగా మంచి సక్సెస్ అందుకున్న నాగ్ రీసెంట్ గానే తన 100వ సినిమాను సెట్స్ పైకి తీసుకెళ్లారు. తమిళ డైరెక్టర్ తో నాగ్100వ సినిమా ఎంతో మంది డైరెక్టర్ల కథలను విన్న నాగార్జునకు తమిళ డైరెక్టర్ రా కార్తీక్ చెప్పిన కథ నచ్చడంతో వెంటనే ఆయనకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చి ఆ సినిమాను సెట్స్ పైకి తీసుకెళ్లగా, ఈ మూవీ పవర్ ప్యాక్డ్ యాక్షన్ ఎంటర్టైనర్ గా ఉండబోతుందని నాగ్ ఇప్పటికే క్లారిటీ ఇచ్చారు. ఇదిలా ఉంటే ఇప్పుడీ సినిమా గురించి ఓ ఇంట్రెస్టింగ్ అప్డేట్ తెలుస్తోంది. మెయిన్ హీరోయిన్ గా టబు కింగ్100 వర్కింగ్ టైటిల్ తో తెరకెక్కుతున్న ఈ సినిమాలో నాగ్ సరసన ముగ్గురు హీరోయిన్లు నటించనున్నారని తెలుస్తోంది. అందులో సీనియర్ హీరోయిన్ టబు కీలక పాత్రలో నటిస్తుండగా, రీసెంట్ గా సుస్మితా భట్ మరో హీరోయిన్ గా ఎంపికైనట్టు సమాచారం. మూడో హీరోయిన్ గా ఓ ప్రముఖ హీరోయిన్ ను ఫిక్స్ చేయడానికి మేకర్స్ డిస్కషన్స్ చేస్తున్నారని, రీసెంట్ గానే ఈ మూవీకి సంబంధించిన ఓ చిన్న షెడ్యూల్ కూడా పూర్తైనట్టు తెలుస్తోంది. మరి ముగ్గురు భామలతో నాగ్ ఈసారి ఏ మేరకు మెప్పిస్తారో చూడాలి.



# కియారా చెప్పేసింది కాస్కోండిక!

అలనాటి అందాల బాలీవుడ్ తార మీనా కుమారి బయోపిక్ కి రంగం సిద్ధమవుతోన్న సంగతి తెలిసిందే. సిద్దార్ద్ పి. మల్హోత్రా ఈ సినిమా బాధ్యతలు తీసుకున్నారు. ప్రస్తుతం స్టోరీ సహా ప్రీ ప్రొడక్షన్ పనులు వేగంగా జరుగు తున్నాయి. అన్ని పనులు పూర్తి చేసి ఈ ఏడాదిలోనే పట్టాలెక్కించడానికి రెడీ అవుతున్నారు. అయితే మీనా కుమారి పాత్రలో బాలీవుడ్ నుంచి ఏ నటి రంగంలోకి దిగుతుంది? అన్నది ఇంత వరకూ సరైన స్పష్టత లేదు. తొలుత కృతి సనన్ పేరు తెరపైకి వచ్చింది. అటుపై కియారా అద్వాణీ వెలుగులోకి వచ్చింది. కానీ అధికారికంగా ఎలాంటి కన్ఫర్మేషన్ లేకపోవడంతో నటి ఎవరు? అన్నది క్లారిటీ లేకుండా పోయింది. అటు మేకర్స్ గానీ..ఇటు నటీమణులు గానీ ఎవరూ స్పందించలేదు. తాజాగా ఈ ప్రచారంపై కియారా పూర్తి క్లారిటీ ఇచ్చేసింది. మీనా కుమారి పాత్రలో తానే నటిస్తున్నట్లు అధికారికంగా వెల్లడించింది. కమల్ ఔర్ మీనా టైటిల్ తో ఈ సినిమా తెరకెక్కనుంది. ఇందులో మీనా కుమారి భర్త కమల్ పాత్ర ఏ నటుడు పోషిస్తారు? అన్నది ఆసక్తికరం. ఇంత వరకూ ఆ పాత్రకు సంబంధించి ఎంపిక కూడా పూర్తి కాలేదు. ఆమె జీవితం తెరిచిన పుస్తకం: కొంత మంది యువ నటుల పేర్లు పరిశీలిస్తున్నారు. ఈ పని మనిహా ప్రీ ప్రొడక్షన్ పనులు పూర్తయ్యాయి.అయితే ఈ సినిమా మాత్రం వచ్చే ఏడాది ఆరంభంలోనే ప్రారంభించాలని మేకర్స్ సన్నాహాలు చేస్తున్నారు. ఈ లోగా మిగతా పనులు కూడా పూర్తి చేయనున్నారు. ఒక్కసారి మీనా జీవితంలోకి వెళ్తే... బాలీవుడ్లో ట్రాజెడీ క్వీన్ మీనా కుమారి కి పేరు గాంచారు. వృత్తి, వ్యక్తిగత జీవితం తెరిచిన పుస్తకం లాంటింది. నటిగా ఎన్నో క్లాసిక్ హిట్స్ తో తనకంటూ బాలీవుడ్ చరిత్రలో కొన్ని పేజీలు రాసిపెట్టారు. జీవితాన్ని చిన్నాభిన్నం చేసిన కారణాలు: సాహిబ్ బివి ఔర్ గులాం–, –దిల్ ఏక్ మందిర్–, –ఫూల్ ఔర్ పత్తర్–, –పకీజా లాంటి చిత్రాలో అప్పట్లో మీనా కుమారి ఓ సంచలనం. సినిమాలు చేస్తున్నంత కాలం మీనా కుమారి బాలీవుడ్ లో ఓ మెరుపు. అలాగే ఆమె వ్యక్తిగత జీవితం ఎంతో విషాధకరమైంది. ప్రేమ, నిరాశ, మద్యపానం అనే అంశాలు మీనా కుమారి జీవితాన్ని చిన్నాభిన్నం చేసాయి. వృత్తి గత జీవితంలో ఎంత గొప్ప సక్సెస్ సాధించిందో వ్యక్తిగత జీవితంలో అంతకంతకు కోల్పోయింది.




# శివగామిని కొత్త అవతార్‌కి మార్చిన వర్మ...!

రామ్ గోపాల్ వర్మ నుంచి సినిమా వస్తుందంటే ఒకప్పుడు ఉన్నంత ఉత్సాహం, ఆసక్తి ఇప్పుడు లేదు అని చెప్పక తప్పదు. ఆయన సినిమాల మేకింగ్ పై ఆసక్తి తగ్గించడం వల్లే ప్రేక్షకులు ఆయన సినిమాల పట్ల ఆసక్తి తగ్గించారు అనేది చాలా మంది అభిప్రాయం. వర్మ శ్రద్ధ పెట్టి సినిమాలు తీస్తే ఇప్పటికీ అద్భుతాలను ఆవిష్కరిస్తాడు అంటూ ఆయన అభిమానులు చాలా నమ్మకంగా ఉన్నారు. కానీ వర్మ ప్రతి సినిమాను సరదాగా ప్రకటిస్తున్నాడు, సీరియస్‌నెస్ లేకుండా రూపొందిస్తున్నాడు, లైట్ మోడ్ అన్నట్లుగా విడుదల చేస్తున్నాడు. దాంతో సినిమాలన్నీ కూడా ఇలా వచ్చి అలా వెళ్లి పోతున్నాయి. ఆయన మార్క్ ఎక్కడ కూడా కనిపించలేదు. ప్రస్తుతం రామ్ గోపాల్ వర్మ చేస్తున్న సినిమా ఏంటి అంటే చాలా తక్కువ మంది మాత్రమే చెప్పగలరు. చాలా మంది వర్మ మళ్లీ ఒక సినిమా తీస్తున్నాడా అన్నట్లుగానే మాట్లాడుతారు. వర్మ ఇప్పుడు పోలీస్ స్టేషన్ మే భూత్ సినిమాను రూపొందిస్తున్న విషయం తెల్సిందే. రామ్ గోపాల్ వర్మ కొత్త సినిమా... సాధారణంగా వర్మ ప్రతి సినిమాను కొన్ని నెలల గ్యాప్‌లోనే పూర్తి చేయడం మనం చూస్తూ ఉంటాం. కానీ రామ్ గోపాల్ వర్మ తాజా చిత్రం పోలీస్ స్టేషన్ మే భూత్ సినిమాకు ఎక్కువ సమయం తీసుకుంటున్నాడు. మనోజ్ బాజ్‌పాయి, జెనీలియా ముఖ్య పాత్రల్లో ఈ సినిమాను వర్మ ప్రకటించిన విషయం తెల్సిందే. సినిమా షూటింగ్ ప్రారంభం అయినప్పటి నుంచి ఏదో ఒక అప్‌డేట్‌ను వర్మ ఇచ్చి వార్తల్లో ఉంచే ప్రయత్నం చేస్తున్నాడు. కానీ జనాలు మాత్రం ఈ సినిమా సైతం వర్మ నుంచి వచ్చిన గత చిత్రాల మాదిరిగానే పేలవంగా ఉంటుందని భావిస్తున్నారు. అందుకే ఈ సినిమాను పెద్దగా పట్టించుకోవడం లేదు. కానీ కొందరు మాత్రం ఈ సినిమాలో మ్యాటర్ ఉంటుంది అనే విశ్వాసంను వ్యక్తం చేస్తున్నారు. తాజాగా ఈ సినిమాలో సీనియర్ హీరోయిన్ రమ్యకృష్ణ కీలక పాత్రలో కనిపించబోతుందని వర్మ స్వయంగా ప్రకటించాడు.





# వందేళ్ల తర్వాత చూద్దాం...

## అభిమాని ప్రపోజల్‌కు రష్మిక ఫన్నీ రిప్లయ్

సోషల్ మీడియాలో ఎప్పుడూ చురుగ్గా ఉండే ప్రముఖ నటి రష్మిక మందన్న, సోమవారం ఇన్‌స్టాగ్రామ్‌లో అభిమానులతో ముచ్చటించారు. 'ఆస్క్ మీ ఎనీథింగ్' సెషన్‌లో భాగంగా ఫ్యాన్స్ అడిగిన పలు ప్రశ్నలకు ఓపికగా, ఆసక్తికరంగా సమాధానాలిచ్చారు. ఈ క్రమంలో ఓ అభిమాని అడిగిన ప్రశ్నకు ఆమె ఇచ్చిన జవాబు ఇప్పుడు వైరల్‌గా మారింది."కాస్త తొందరగానే అడిగేస్తున్నా.. రాబోయే 400-500 ఏళ్ల పాటు నా వాలెంటైన్‌గా ఉంటారా?" అని ఓ నెటిజన్ రష్మికను ప్రశ్నించాడు. ఈ ఊహించని ప్రపోజల్‌కు రష్మిక అంతే చమత్కారంగా స్పందించారు. "ఈ 100 సంవత్సరాల తర్వాత కూడా మనం ఇదే జన్మలో బతికి ఉంటే.. అప్పుడు తప్పకుండా ఉందాం" అంటూ నవ్వుతూ, హృదయం ఎమోజీని జోడించి సమాధానమిచ్చారు.

ఇదే సెషన్‌లో తన తదుపరి చిత్రం 'ది గర్ల్‌ఫ్రెండ్' షూటింగ్ అనుభవాల గురించి కూడా పంచుకున్నారు. "ఇతర సినిమాలతో పోలిస్తే 'ది గర్ల్‌ఫ్రెండ్' షూటింగ్ అనుభవం ఎలా ఉంది?" అని మరో నెటిజన్ అడగ్గా, ఆ సినిమా తనను మానసికంగా చాలా అలసిపోయేలా చేసిందని రష్మిక వెల్లడించారు. "సాధారణంగా మనం మర్చిపోవాలనుకునే ఎన్నో లోతైన, నిజమైన భావోద్వేగాలను ఈ సినిమా కోసం మళ్లీ గుర్తుచేసుకోవాల్సి వచ్చింది. ఆ అనుభవాలను మళ్లీ జీవించడం నాకు చాలా కష్టంగా అనిపించింది" అని ఎమోషనల్ అయ్యారు. ఈ విషయం గురించి దర్శకుడు రాహుల్ రవీంద్రన్‌ను అడిగితే చెబుతారని కూడా ఆమె పేర్కొన్నారు.

రాహుల్ రవీంద్రన్ రచన, దర్శకత్వంలో తెరకెక్కుతున్న 'ది గర్ల్‌ఫ్రెండ్' చిత్రానికి హేషమ్ అబ్దుల్ వాహబ్ సంగీతం అందిస్తున్నారు. ఈ సినిమా నవంబర్ 7న థియేటర్లలోకి వచ్చే అవకాశం ఉంది.

Printed , Published and Owned by Marepally Ashok , Printed at Dilip Offset Printers, H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District -500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana State. Editor : Marepally Ashok, RNI.No :TELTEL/2023/85745. E mail id : ashok.laghs123@gmail.com. Cell. No: 8978701613